# మంత్రులకు ర్యాంకులు.. పనితీరు.. మంత్రులకు ర్యాంకులు

**అమరావతి :** మొదటి ఆరు నెలలు ఫర్వాలేదు.. ఇక ఊరుకోనని మంత్రులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కేబినెట్ భేటీ అనంతరం మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఫైల్స్ క్లియరెన్స్‌లో మంత్రుల పనితీరును సీఎం చంద్రబాబు వివరించారు. తాను 6వ స్థానంలో ఉన్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఫైల్స్ వేగంగా క్లియర్ చేయాలని మంత్రులకు సీఎం సూచించారు. అయితే ఫైల్స్ క్లియరెన్స్‌లో తొలి స్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్ ఉంటే.. చివరి స్థానంలో వాసంశెట్టి సుభాష్ ఉన్నారన్నారు.
ఇక మంత్రులు వరుసగా.. కందుల దుర్గేష్ (2), కొండపల్లి శ్రీనివాస్ (3), నాదెండ్ల మనోహర్ (4), డోలా బాల వీరాంజనేయులు (5), సీఎం చంద్రబాబు (6), సత్యకుమార్ (7), లోకేష్ (8), బీసీ జనార్థన్ రెడ్డి (9), పవన్ కల్యాణ్ (10), సవిత (11), కొల్లు రవీంద్ర (12), గొట్టిపాటి రవికుమార్ (13), నారాయణ (14), టీజీ భరత్ (15), ఆనం రాంనారాయణరెడ్డి (16), అచ్చెన్నాయుడు (17), రాంప్రసాద్ రెడ్డి (18), గుమ్మడి సంధ్యారాణి (19), వంగలపూడి అనిత (20), అనగాని సత్యప్రసాద్ (21), నిమ్మల రామానాయుడు (22), కొలుసు పార్థసారథి (23), పయ్యావుల కేశవ్ (24), చివరి 25వ స్థానంలో వాసంశెట్టి సుభాష్ ఉన్నట్లు సీఎం చంద్రబాబు వివరించారు.
తక్కువ ఫైల్స్ ఉండే వాళ్లు కూడా క్లియరెన్స్‌లో వెనుకబడి ఉంటే ఎలా? అంటూ వెనుకబడిన మంత్రులను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. మధ్యాహ్న భోజన పథకానికి న్యాణ్యమైన బియ్యం ఇవ్వాలని మంత్రులను ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్ శాఖపై ఫిర్యాదులు వస్తున్నాయి.. వాటిని తగ్గించాల్సి ఉందన్నారు. రెవెన్యూపై ఫిర్యాదులను త్వరలో తగ్గిస్తామని ఈ సందర్భంగా ఆ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. ఇన్‌చార్జ్ మంత్రులు ఇసుక, మద్యంలో ఫిర్యాదులపై వెంటనే సమీక్షించాలన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌పై వెంటనే నిర్ణయం



తీసుకోవాల్సి ఉందన్నారు. రెండు, మూడు నెలల్లో విధివిధానాలు ఖరారు చేయాలని ఆదేశించారు.
2028 లోపు బనకచర్ల ప్రాజెక్ట్ పూర్తి చేయాలన్నారు. అలాగే ఇన్‌చార్జ్ మంత్రులు సూర్యఘర్‌పై దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. అందులోభాగంగా 10 లక్షల కనెక్షన్లు లక్ష్యంగా పెట్టుకోవాల్సి ఉందని చెప్పారు. హైదరాబాద్‌లో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థలా.. రాష్ట్రంలో ఓ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. అందుకోసం మంత్రులు లోకేష్, పయ్యావుల, నారాయణతో కమిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతపురంలో కస్టమ్స్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ పరిశీలించాలని మంత్రులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. అయితే ఫైల్స్ క్లియరెన్స్‌లో దేశంలోనే రాష్ట్రం మూడో స్థానంలో ఉన్నామన్నారు. శాఖలపరంగా ఇకపై మంత్రులు పని తీరు పెంచాల్సి ఉందన్నారు. కేంద్ర బడ్జెట్ వచ్చింది.. మార్చిలో మన బడ్జెట్ వస్తుందని తెలిపారు. ఢిల్లీలోని వివిధ శాఖల్లో మిగిలి పోయిన బడ్జెట్‌ను మనం తెచ్చుకోవాల్సి ఉందన్నారు. జీఎస్‌డీపీపై దృష్టి కేంద్రీకరించేందుకు సచివాలయం సిబ్బందిలో.. మండలానికి ఒకరు చొప్పున పెట్టుకోవాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు వాట్సాప్ గవర్నెన్స్‌కు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. డీఎస్సీ స్కూల్ ప్రారంభం కాక ముందే తల్లికి వందనం ఇస్తాని తెలిపారు. అలాగే ద్రవ్యోల్బణంపై రెగ్యులర్‌గా మానిటరింగ్ జరిగాల్సి ఉందన్నారు. అయితే దావోస్‌లో మంచి ఫీడ్‌బ్యాక్ వచ్చిందని చెప్పారు. అయితే అమెరికా నుంచి మన వారిని వెనక్కి పంపుతున్నారంటూ ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు మంత్రులు తెలిపారు. తెలుగు వాళ్లకు పెద్దగా ఇబ్బంది ఉండక పోవచ్చన్నారు. ఏపీసీవోఎస్ ద్వారా కాకుండా ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని.. శాఖల వారీగా చేసుకోమని.. అలాగే ఏజెన్సీలో ద్వారా చేసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# ఏపీలో ప్రశ్నించే స్వరాలు పెరిగాయి

-మొదటిపేజీ తరువాయి

ఎన్నో సాధించుకుంది చంద్రబాబు విధ్వంసాలు అన్నీ విన్నీ కావు మా హయాంలో తాడిపత్రిలో ఎన్నికల పారదర్శకంగా జరిపాం హ్యాట్సాఫ్ జగన్ అని అక్కడి టీడీపీ ఇంఛార్జి చెప్పారు నాలాగా చంద్రబాబు ఎందుకు బటన్ నొక్కలేకపోతున్నారు? రాజకీయాల్లో క్రెడిబిలిటీ ఉండాలి ఫలానా వాళ్లు మా నాయకులని కాలర్ ఎగరేసుకునేలా ఉండాలి అసెంబ్లీ ఎన్నికల సమయంలో చంద్రబాబును నమ్మొద్దని ప్రజలకు ఎంతగానో విజ్ఞప్తి చేశానని, చంద్రబాబును నమ్మడమంటే పులి నోట్లో తలపెట్టడమేనని చెప్పినట్లు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు. చంద్రబాబును నమ్మడమంటే చంద్రముఖిని నిద్రలేపడమేనని చెప్పినట్లు గుర్తుచేశారు. గురువారం ఉదయం జగన్ మీడియా ముందుకు వచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో ఒక్క సంవత్సరం జరిగిన ఒడిదుడుకులను తీసుకుని ప్రజల్లో తప్పుడు ప్రచారం చేశారని చంద్రబాబుపై విరుచుకుపడ్డారు.
చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిది నెలలలోనే ఏపీలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ఆరోపించారు. అప్పులు చేయడంలో చంద్రబాబు సర్కారు అన్ని రికార్డులను బద్దలు కొట్టిందని విమర్శించారు. ఈ తొమ్మిది నెలల కాలానికి బడ్జెటరీ అకౌంట్ అప్పులే రూ.80 వేల కోట్లని జగన్ వివరించారు. అమరావతి పేరుతో రూ.52 వేల కోట్లు, మార్క్‌ఫెడ్, సివిల్ సప్లయి ద్వారా రూ.8 వేల కోట్లు, ఏపీఎండీసీ ద్వారా రూ. 5 వేల కోట్లు.. మొత్తంగా రూ. 1.45 లక్షల కోట్లు అప్పులు చేశారని మండిపడ్డారు. మరి ఇన్ని అప్పులు చేసిన ప్రభుత్వం ఎన్ని బటన్ లు నొక్కిందని,



ఎంతమంది పేదలకు డబ్బు పంచిందని జగన్ నిలదీశారు.

**వైసీపీ ప్రభుత్వ పథకాలకు బ్రేక్**

తమ సర్కారు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన మత్స్యకార భరోసా, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, జగనన్న చేదోడు, లా నేస్తం, రైతు భరోసా, వసతి దీవెన తదితర పథకాలకు కూటమి సర్కారు మంగళం పాడిందని జగన్ ఆరోపించారు. ఆ పథకాలను నిలిపివేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం వచ్చాక వలంటీర్లను ఎలా మోసం చేసిందో చూశామని, కొత్తగా ఉద్యోగాలు కల్పించలేదని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2.6 లక్షల మంది వలంటీర్లతోపాటు బెవరేజెస్ లోని 18 వేల మంది ఉద్యోగులను ప్రభుత్వం తొలగించిందని చెప్పారు. పీఆర్సీ చైర్మన్ తో బలవంతంగా రాజీనామా చేయించిన చంద్రబాబు సర్కారు.. ఐఆర్ పేరుతో ఉద్యోగులను మోసం చేసిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇంకా మూడు డీఏలు పెండింగ్ లోనే ఉన్నాయని ఆరోపించారు. ఒకటో తారీఖున జీతాలు ఇస్తున్నామని ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందన్నారు. ఆర్థిక విధ్వంసం అంటే ఇదేనని జగన్ చెప్పారు. చంద్రబాబు చెప్పిన అబద్ధాలను, చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తామని జగన్ తెలిపారు.

**విజయసాయిరెడ్డికైనా, మరెవరికైనా... విశ్వసనీయత ముఖ్యం: జగన్**

వైసీపీకి, రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేయడం రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై సీఎం జగన్ ఈరోజు స్పందిస్తూ... బయటకు వెళ్లే ప్రతి రాజ్యసభ సభ్యుడికి విశ్వసనీయత ఉండాలని జగన్ అన్నారు. ప్రలోభాలకు లొంగో, భయపడో లేదా రాజీపడో వెళ్లిపోతే ఎలాగని ప్రశ్నించారు. రాజకీయాల్లో కష్టాలు ఉంటాయని... ఐదేళ్లు కష్టపడితే మన సమయం వస్తుందని అన్నారు. విజయసాయిరెడ్డికైనా, మరెవరికైనా విశ్వసనీయత ముఖ్యమని చెప్పారు. అసెంబ్లీ సమావేశాలను తాము బహిష్కరించలేదని జగన్ అన్నారు. శాసనసభ సమావేశాలకు హాజరయ్యే విషయంలో కోర్టుకు కూడా వెళ్లామని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలకు గైర్హాజరుపై వాళ్లు ఏం చేసుకున్నా వాళ్ల ఇష్టమని అన్నారు. ఎదురెదురుగా ఉండి కొట్టుకోవడం ఎందుకని అన్నారు. తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకపోవడంపై కోర్టుకు అసెంబ్లీ స్పీకర్ సమాధానం చెప్పాలని డిమండ్ చేశారు. లిక్కర్ వ్యవహారంతో మిథున్ రెడ్డికి ఏం సంబంధం? అని జగన్ ప్రశ్నించారు. మిథున్ తండ్రి పెద్దిరెడ్డి ఏ శాఖకు మంత్రి? ఆయనకు లిక్కర్ కు ఏం సంబంధమని అడిగారు. ఎవరినో ఒకరిని ఇరికించడం, కేసు పెట్టడం వాళ్లకు అలవాటేనని విమర్శించారు.

## ఇక తెలుగులో జీవోలు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రభుత్వ ఉత్తర్వులను (జీవోలు) ఇంగ్లీష్‌తో పాటు తెలుగులోనూ జారీ చేయాలని నిర్ణయించింది. సాధారణ పరిపాలన శాఖ అన్ని శాఖలకు ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. ముందుగా ఇంగ్లీష్‌లో ఉత్తర్వులు జారీ చేసి, వాటిని వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని,




అనంతరం రెండు రోజుల్లోగా అవే ఉత్తర్వులను తెలుగులోనూ జారీ చేయాలని సూచించింది. అనువాద ప్రక్రియ కోసం డైరెక్టర్ ఆఫ్ ట్రాన్స్‌లేషన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.తెలుగు భాష ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, 98% మంది తెలుగు మాట్లాడే రాష్ట్రంలో ప్రభుత్వ ఉత్తర్వులు సులభంగా అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లో ఇది భాషా సమగ్రతకు తోడ్పడుతుందని ప్రభుత్వం పేర్కొంది. ఇటీవల విజయవాడలో నిర్వహించిన ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో కూడా పాలనా వ్యవహారాలు తెలుగులో జారీ చేయడం అవసరమని తీర్మానించారు. తాజాగా తీసుకున్న నిర్ణయం తెలుగు కవులు, రచయితల నుండి ప్రశంసలు పొందుతోంది. తాజాగా ఒక ఖైదీ పెరోల్‌కు సంబంధించిన ఉత్తర్వులను తెలుగులో విడుదల చేసింది ఏపీ హోం శాఖ.ఈ నిర్ణయాన్ని అమలు చేసే మొదటి చర్యగా, హోం శాఖ తాజాగా ఒక ఖైదీ పెరోల్‌కు సంబంధించిన ఉత్తర్వులను తెలుగులో విడుదల చేసింది. ఇది ప్రజలకు ప్రభుత్వ నిర్ణయాలను మరింత అవగాహన కలిగించే దిశగా తొలి అడుగు అని పేర్కొంది. ప్రభుత్వ జీవోలు తెలుగులో విడుదల కావడంతో, ప్రజలు వాటిని సులభంగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ విధంగా, ప్రభుత్వ ఉత్తర్వులను ఇంగ్లీష్‌తో పాటు తెలుగులోనూ జారీ చేయడం ద్వారా ప్రజలకు అవగాహన పెరగడమే కాకుండా, భాషా సమగ్రతకు కూడా తోడ్పడుతుందంటున్నారు భాషా అభిమానులు.

## ఎమ్మెల్యే వర్సెస్ ఎంపీ

**కడప :** కడప జిల్లాలో బీజేపీ ఉనికి నామమాత్రంగా ఉంటుంది. అయినా కూటమి లెక్కలు కలిసి వచ్చి ఆ జిల్లాకు చెందిన ఇద్దరు కీలక నేతలు బీజేపీ ప్రజాప్రతినిధులుగా గెలిచారు. సీనియర్లు అయిన ఆ ఎమ్మెల్యే, ఎంపీలు ఒకే అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన వారైనప్పటికీ వారి మధ్య సఖ్యత




లేకుండా పోయింది.. నువ్వా నేనా అన్నట్లు కత్తులు దూసుకుంటూ ఆధిపత్యపోరు కొనసాగిస్తున్నారు. ఎక్కడో గెలిచిన ఎంపీ జిల్లాకు వచ్చి ఎమ్మెల్యే వర్గంపై పెత్తనం చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ఇంతకీ ఎవరా నాయకులు? ఆ నియోజకవర్గంలో అసలేం జరుగుతుంది? కమలం పార్టీలో అంతలావు కీచులాటలకు కారణమేంటి?కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో పాలిటిక్స్ ఎప్పుడు హాట్ హాట్‌గానే ఉంటాయి. ఏదో ఒక సంచలనానికి కారణమవుతుంటాయి. ఇప్పుడు ఇక్కడ ఒకే పార్టీకి చెందిన ఇద్దరు నేతలు ఢీ అంటే ఢీ అంటుండటం నియోజకవర్గంలో కాక రేపుతోంది. జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే అయిన దేవగుడి ఆదినారాయణరెడ్డిది ఒకప్పుడు ఫ్యాక్షన్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న ఫ్యామిలీ. ఉత్తరాంధ్రలోని అనకాపల్లి ఎంపీగా బీజేపీ నుంచి గెలిచిన సీఎం రమేష్ కాంట్రాక్టర్ అయిన బిగ్‌షాట్. ఇప్పుడు ఆదినారాయణ రెడ్డి, సీఎం రమేష్‌లు మధ్య విభేదాలు నియోజకవర్గ రాజకీయాల్లో హీట్ పెంచేస్తున్నాయి. ఈ ఇద్దరు కమలం పార్టీ నుండి తొలిసారి పోటీ చేసి గెలిచిన వారే. వారిద్దరి స్వగ్రామాలు జమ్మలమడుగు నియోజకవర్గంలోనే ఉండటం విశేషం.దేవగుడి ఆదినారాయణ రెడ్డి స్వగ్రామం జమ్మలమడుగు.. సీఎం రమేష్ నాయుడు స్వగ్రామం ఎర్రగుంట్ల దగ్గర పొట్లదుర్తి. పొత్తులో భాగంగా అనకాపల్లి ఎంపీ బీజేపీ టికెట్ దక్కించుకున్న సీఎం రమేష్ అనకాపల్లికి వెళ్లి తక్కువ కాలంలోనే అక్కడ చక్రం తిప్పి విజయం సాధించారు. అనకాపల్లి ఎంపీగా ఉన్న సీఎం రమేశ్ జమ్మలమడుగు నియోజకవర్గంలోని విషయాలపై ఫోకస్ పెట్టడం హాట్ టాపిక్ అయి కూర్చుంది. ఆయన దూకుడుతో సొంత పార్టీ ఎమ్మెల్యే అయిన ఆదినారాయణరెడ్డి అసంతృప్తిగా ఉన్నారట.

## బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పెంపు

-మొదటిపేజీ తరువాయి

రుణాలు–సద్వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, వెనుకబడిన తరగతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని స్వయం ఉపాధి పథకాల కోసం రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. 2024–25 ఆర్థిక సంవత్సరం మరో 2 నెలల్లో ముగినుందని, తక్షణమే అర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టాలని స్పష్టంచేశారు. లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు మాత్రమే ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రభుత్వం అందజేసే ఆర్థిక చేయూతను వినియోగించుకునేలా లబ్ధిదారుల్లో చైతన్యం కలిగించి, తక్షణమే యూనిట్లు గ్రౌండింగయ్యేలా చూడాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో కార్పొరేషన్లకు విధులతో పాటు నిధులు కూడా కేటాయించామన్నారు.

**12 వరకూ దరఖాస్తుల గడువు పెంపు**

లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కల్పనకు స్వీకరిస్తున్న దరఖాస్తుల గడువును ఈ నెల 12 తేదీ వరకూ పొడిగిస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఇదే విషయమై జిల్లాల్లో లబ్ధిదారులకు సమాచారమందించాలని సూచించారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో ఆలస్యం చోటుచేసుకోకుండా తహసీల్దార్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. రాబోయే బడ్జెట్ లో బీసీ కార్పొరేషన్ల మరింత నిధులు కేటాయించేలా కృషి చేస్తామన్నారు. కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు వ్యక్తం చేసిన సమస్యలను సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సవితను కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వీరంకి గురుమూర్తి, డూండీ రాకేశ్, నందం అబద్ధయ్య, సదాశివం, దేవేంద్రప్ప, కృష్ణంనాయుడు, చిలకలపూడి పాపారావు, సావిత్రి, పీవీజీ కుమార్, మల్ల సురేంద్ర, కప్పట్రాల సుశీలమ్మ, పాలవలస యశస్విని, నరిసింహా యాదవ్ సహా పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఎవరినీ ఉపేక్షించను

-మొదటిపేజీ తరువాయి

ఉన్నారు. "శాఖలపరంగా ఇక మీరు పెర్ఫార్మెన్స్ పెంచాలి. అందరు గేర్ అప్ కావాలి. కేంద్ర బడ్జెట్ వచ్చింది.. మార్చ్‌లో మన బడ్జెట్ వస్తుంది. ఢిల్లీలో వివిధ శాఖల్లో మిగిలిపోయిన బడ్జెట్ ఉంటుంది.. ఆ నిధులను మనం తెచ్చుకోవాలి" అని సూచించారు.

**ప్రజల నుంచి మంచి స్పందన...**

సచివాలయం సిబ్బందిలో ఐదుగురికి ఎంపిక చేసి ఒక్కో మండలానికి ఒక్కొక్కరిని పెట్టుకోవాలని.. వీళ్ళకు ఒక ప్రొఫెషనల్ ఉంటారని.. వీళ్ళకు ఒక స్పెషల్ ఆఫీసర్ ఉంటారని తెలిపారు. వీళ్లు జీఎస్‌డీపీపై దృష్టి కేంద్రీకరిస్తారని తెలిపారు. వాట్స్ ఆప్ గవరెన్స్‌కు మంచి స్పందన వస్తుందని అన్నారు. రెగ్యులర్‌గా సర్వేలు చేయిస్తున్నానని.. అన్ని పథకాలపై ప్రజల నుంచి ప్రభుత్వానికి మంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తుందన్నారు. దీనిని ఇంకా మరింత పెంచుకోవాలని చెప్పారు. ఈ ఏడాది విద్యాసంవత్సరం ప్రారంభంకాక ముందే తల్లికి వందనం నిధులు వేస్తామని.. అలాగే డీఎస్సీ నియామకాలను కూడా పూర్తి చేస్తామని చెప్పారు. ద్రవ్యోల్బణంపై ఆర్థికశాఖ మంత్రి ఆధ్వర్యంలో ఉన్న కమిటీ రెగ్యులర్‌గా మానిటరింగ్ జరిగాలన్నారు. దావోస్‌లో గ్రీన్ ఎనర్జీ, హైడ్రోజన్ ఎనర్జీతో పాటు వివిధ అంశాలపై మంచి ఫీడ్ బాక్ వచ్చింది.. మన బ్రాండ్ ఇమేజ్ బాగుందని మంత్రులకు సీఎం చెప్పారు.

## డబుల్ వర్క్ చేయాల్సి వస్తోంది..

-మొదటిపేజీ తరువాయి

పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చే శక్తి ఇరిగేషన్ శాఖకే ఉందని పేర్కొన్నారు.

## జగన్‌కు మతి భ్రమించింది

-మొదటిపేజీ తరువాయి

చేశారు. జగన్ కు మతి భ్రమించిందని అన్నారు. కేడర్ లో నమ్మకం నింపడానికి, మనసుకు సర్ది చెప్పుకోవడానికి జగన్ ప్రయాస పడుతున్నారని కేశవ్ అన్నారు. అసెంబ్లీని ఎదుర్కొనే ధైర్యం లేకే ఇలా మాట్లాడుతున్నారని విమర్శించారు. జగన్ కలలు కల్లలుగానే మిగిలిపోతాయని చెప్పారు.

## ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇప్పటి నుండి మరో లెక్క..

**విజయవాడ :** ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇప్పటి నుండి మరో లెక్క.. నాలో కూడ మార్పు వచ్చింది. నేనేంటో చూపిస్తా.. జగన్ 2.నీ ను చూడబోతున్నారంటూ మాజీ సీఎం జగన్ సంచలన కామెంట్స్ చేశారు.ప్రజల కోసం పని చేస్తే ఎలా ఉంటుందో చూపించామని, ఇప్పుడు కార్యకర్తల కోసం పని చేస్తే ఎలా ఉంటుందో చూపిస్తానని అన్నారు వైసీపీ అధినేత జగన్ అన్నారు. బెజవాడ వైసీపీ కార్పోరేటర్లతో సమావేశమైన జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఎన్నికల సందర్భంగా చెప్పినట్టుగానే పథకాలు అమలు చేయలేక చంద్రబాబు చేతులు ఎత్తేస్తున్నారని ఎద్దేవా చేశారు.లండన్ నుంచి వచ్చిన తర్వాత తొలిసారిగా తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో నేతలను ఉద్దేశించి జగన్ మాట్లాడారు. ఈ సమావేశంలోనే ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. కార్యకర్తల కోసం ఇకపై గట్టిగా పని చేస్తాను అని చెబుతూనే తప్పుడు కేసులు పెట్టిన వారిపై ప్రైవేటు కేసులు పెడతానంటూ వార్నింగ్ ఇచ్చారు. తాము అధికారంలో ఉన్నప్పుడు పాలనపై ఫోకస్ పెట్టి కార్యకర్తలను విస్మరించిన వాట వాస్తవమేనని ఇకపై అలా జరగదని హామీ ఇచ్చారు. ఇప్పుడు చంద్రబాబు పెట్టిన కష్టాలు, బాధలు చూస్తున్నామని కచ్చితంగా అన్నింటికీ బదులు తీర్చుకుంటామని అన్నారు. అధికార పార్టీ నాయకులు దొంగ కేసులు పెడుతున్నారని, బెదిరిస్తున్నారని అయినా ఎవరూ భయపడొద్దని భరోసా ఇచ్చారు. ఈసారి కచ్చితంగా అధికారంలోకి వస్తామని జగన్ ధీమా వ్యక్తం చేశారు. ఈసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 30 ఏళ్లు పరిపాలిస్తామన్నారు. విలువలు విశ్వసనీయతతో రాజకీయాలు చేస్తున్నామని వాటిని ప్రజలు గుర్తిస్తున్నారని 9 నెలలు అయిన చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేదని గుర్తు చేశారు. ఇలా జరుగుతుందని ఎన్నికల ప్రచారంలోనే చెప్పానని గుర్తు చేసారు జగన్. ఇప్పుడు అన్నీ ప్రజలకు గుర్తుకు వస్తున్నాయని ఈసారి ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం ఏరులై పారుతోందని ఊరికో బెల్టుషాపు నడుస్తోందని వాటినే ఎమ్మెల్యేలు నడిపిస్తున్నారని ఆరోపించారు జగన్. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఏ పని కావాలన్నా ఎమ్మెల్యేల నుంచి చంద్రబాబు వరకు ముడుపు చెల్లించుకోవాల్సి ఉంటుందని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు ఉంటాయని కేసులు పెడతారని వాటిని చూసి భయపడిపోవద్దని అన్నారు జగన్. అలాగని వ్యక్తిత్వాన్ని కోల్పోవద్దని సూచించారు. అందుకు తానే ఉదాహరణ అని అన్నారు జగన్. టీడీపీ కాంగ్రెస్ కలిసి తనపై అక్రమ కేసులు పెట్టి 16 నెలలు జైల్లో కూడా ఉంచారని తర్వాత ఏం జరిగిందో అందరికి తెలుసని అన్నారు. ప్రజలు అండగా ఉన్నారని తెలిపారు. లోకల్ సంస్థల ఎన్నికల్లో ఎవరూ సాధించలేని విజయాలను వైసీపీ సొంతు చేసుకుందని వారిలో కొందర్ని కూటమి ప్రభుత్వం ప్రలోభాలు పెట్టి లాక్కుంటుందని అన్నారు జగన్. కొందరు మాత్రం వైసీపీకి మద్దతుగా నిలబడ్డారని గుర్తు చేశారు. అలా నిలబడిన వారిని చూసి గర్వపడుతున్నాను అన్నారు. ఇదంతా ప్రజల సహకారంతోనే సాధించామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారమన్నారు. ఎప్పుడు ఏ పథకం ఇస్తామో చెప్పి మరీ అమలు చేశామన్నారు. కరోనా లాంటి పరిస్థితుల్లో కూడా సాకులు చెప్పకుండా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు జగన్. అందుకే వైసీపీ నేతలు, కార్యకర్తలు సగర్వంగా ప్రజల మధ్యకు వెళ్లగలుగుతున్నారని జగన్ అన్నారు. అన్ని కష్టాల్లో ప్రజలకు అండగా ఉండటంతో కాలర్ ఎగరేసుకొని తిరగుతున్నామని చెప్పుకొచ్చారు. గెలిచిన 9 నెలలే అవుతున్నా ప్రజల మధ్యకు వెళ్లలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇవ్వాల్సిన పథకాలు గురించి అడుగుతున్నారని తెలిపారు. ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పోలీసు రాజ్యం నడుపుతున్నారని ఆరోపించారు జగన్. చంద్రబాబు నైజం ప్రజలకు పూర్తిగా అర్థమవుతుందని అందుకే వచ్చే ఎన్నికల నాటికి ఊహించని మెజార్టీతో వైసీపీ అధికారంలోకి వస్తుందన్నారు. జమిలీ ఎన్నికలు అంటున్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా విశ్వసనీయతతో ప్రజల ముందుకు వెళ్దామన్నారు. ఈసారి జగనన్న 2.0 చూస్తారని అన్నారు. కార్యకర్తల కోసం జగన్ పని చేస్తే ఎలాఉంటుందో చూస్తారని అన్నారు. కార్యకర్తలు పడుతున్న ఇబ్బందులు చూసిన తర్వాత అండగా ఉండాలని నిర్ణయించుకున్నానని అన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



# మాది చేతల ప్రభుత్వం

## పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయాల్సిందే
### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి






PROPOSED
MARKAPURAM DISTRICT -OUT LINE

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఫిబ్రవరి 6)

మాది చేతల ప్రభుత్వం. మాటల ప్రభుత్వం కాదు. పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయాల్సిందే. ఈ విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాటిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తారని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు కోసం తాను ఎన్ని ఇబ్బందులైనా ఎదుర్కొంటానని, ప్రజలకు, ఈ ప్రాంత వాసులకు ఇచ్చిన మాటను నెరవేర్చి జిల్లా కేంద్రాన్ని సాధిస్తానన్నారు. మార్కాపురం జిల్లా కేంద్రం అయితేనే పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని గట్టిగా చెప్పారు. ప్రజల డిమాండ్లు, పరిపాలనా సౌలభ్యం కోసమే పాలనా కేంద్రాల వికేంద్రీకరణ, కొత్త జిల్లాల ఏర్పాటని గత ప్రభుత్వం చెప్పింది. పశ్చిమ ప్రాంతాన్ని మాత్రం మోసం చేసింది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మార్కాపురం జిల్లా కేంద్రంగా ఏర్పడుతుందన్న ఆశలు ప్రజలు రేకెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో మార్కాపురం జిల్లా ఆవశ్యకతపై షణ్ముఖ వెలుగు ప్రత్యేక కథనం....

**మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేయాల్సిందే**

ప్రకాశం జిల్లాలో మార్కాపురం ప్రాంత పరిస్థితి విరుద్ధంగా ఉంది. తేలిగ్గా వెళ్లగలిగేలా, దగ్గరగా ఉండేలా కొత్త జిల్లాలు ఏర్పాటు చేశామంటున్నా గత ప్రభుత్వం అక్కడి ప్రజలు జిల్లా కేంద్రం ఒంగోలు వెళ్లాలంటే సుమారు 140 కిలో మీటర్లు ప్రయాణించాల్సి వస్తోంది. రాకపోకలకే 8 గంటలకు పైగా పడుతోంది. లోక్‌సభ నియోజకవర్గం ప్రాతిపదికగా కొత్త జిల్లాల ఏర్పాటు అనే అంశానికి చాలాచోట్ల మినహాయింపులు ఇచ్చినా జిల్లా కేంద్రానికి సరిపడా జనాభా, విస్తీర్ణం, అన్ని రకాల అనుకూలతలున్న పశ్చిమ ప్రాంతాన్ని విస్మరించారనే భావన స్థానికుల్లో నేటికీ వ్యక్తమవుతోంది. ఏజెన్సీ జిల్లాల్లో మూడు, నాలుగు శాసనసభ నియోజకవర్గాలతో జిల్లాలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో ప్రకాశం జిల్లాలో పూర్తిగా వెనకబడిన పశ్చిమ ప్రాంతాన్ని కూడా ప్రత్యేకంగా గుర్తించి మార్కాపురం కేంద్రంగా కనిగిరి, గిద్దలూరు, యర్రగొండపాలెం, మార్కాపురం, దర్శి నియోజకవర్గాలతో ప్రత్యేక జిల్లాగా ఎందుకు ప్రకటించకూడదని ప్రశ్నిస్తున్నారు. వెనుకబాటే ప్రామాణికం అనుకుంటే ఏజెన్సీ ప్రాంతాల కంటే వెనుకబడ్డాం. దూరాభారం తీసుకున్నా జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే నాలుగైదు గంటలు పడుతుంది. దశాబ్దాలుగా కరవులోనే బతుకుతున్నాం. మరెందుకు మాకు ప్రత్యేక జిల్లా ఇవ్వరనే డిమాండ్లు పెరుగుతున్నాయి. పశ్చిమ ప్రాంత ప్రజలు ప్రస్తుత జిల్లా కేంద్రమైన ఒంగోలుకు వెళ్లాలంటే తెల్లవారుజామున మొదటి బస్సెక్కితే పని పూర్తయి తిరిగివచ్చేసరికి ఏ అర్ధరాత్రో దాటుతుంది. ఒక మనిషి జిల్లా కేంద్రానికి వెళ్లి రావాలంటే రూ.500 కావాలి.

**మార్కాపురం నడిపి ప్రాంతం కావడంతో..**

పశ్చిమ ప్రకాశంలోని గిద్దలూరు, యర్రగొండపాలెం, దర్శి, కనిగిరి నియోజకవర్గాలకు మార్కాపురం సరిగ్గా నడిమి ప్రాంతం. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి సంకల్పించిన జలయజ్ఞంలో ప్రధానమైన వెలుగొండ ప్రాజక్టు పూర్తయితే త్రాగు నీటికి, సాగు నీటికి కొదవ ఉండని నేలయిది. నల్లమల అభయారణ్యాలను పర్యాటకంగా అభివృద్ధి పరచగల అవకాశమున్న ప్రాంతమిది. ఆయుర్వేద వనమూలికలకు పశ్చిమ ప్రాంత నేల పుట్టినిల్లు. సిరి ధాన్యాలకు, చిరు ధాన్యాలకు అనువైన క్షేత్రమిది. పలకల గనుల పారిశ్రామిక కేంద్రం. ప్రాభవం కోల్పోయినా రైల్వే లోకో స్టేషన్‌గా, విమానాశ్రయంగా పశ్చిమ ప్రకాశం హృదయతుల్యంగా దొనకొండ విరాజిల్లిన చరిత్రయిది. జానపదుల దివ్య కళా వైభవాలను ఆలయాల సాంస్కృతిక సంపదలను గుండ్లకమ్మ నదీ నాగరికతను, చందవరం బౌద్ధ ప్రబోధాలను, భైరవకోన పరమేశ్వర తత్త్వాలను శ్రీ చెన్నుని రథోత్సవ సందేశాలను జీవన వేదంగా ప్రబోధిస్తున్న తాత్విక గురుపీఠమిది. మార్కాపురం కేంద్రంగా జిల్లా రూపకల్పన చేయడం నిజానికి ఒక చారిత్రక అవసరం.

**ప్రకాశం విభజనలో హేతుబద్ధత లేదు..**

జిల్లాల పునర్విభజన పై ప్రభుత్వ తాజా ప్రతిపాదనలు ప్రకాశం జిల్లా విషయంలో హేతుబద్ధంగా లేవన్న విమర్శలు వినిపిస్తున్నాయి. భౌగోళిక అంశాలను దృష్టిలోకి తీసుకోకుండా పార్లమెంట్ యూనిట్‌గా జిల్లా ఏర్పాటు వల్ల పశ్చిమ ప్రాంత ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉండనుంది. ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలుకు 100 నుంచి 150 కి.మీ దూరంలో మార్కాపురం డివిజన్‌లోని 12 మండలాలతో పాటు కనిగిరి నియోజకవర్గంలోని పలు మండలాలు ఉన్నాయి. అవన్నీ ఒంగోలు పార్లమెంట్ పరిధిలో ఉన్నాయి. ఒంగోలు జిల్లాలోనే ఉంచారు. గతం నుంచే మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు కోసం ప్రజలు పోరాడుతుండగా పట్టించుకోకపోవడంతో ఆందోళనకు సిద్ధమయ్యారు.

**మార్కాపురం జిల్లాగా ఏర్పడితే కలిగే ప్రయోజనాలు..**

మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పడితే దానిని అనుకుని వున్న ఐదు నియోజకవర్గాల ప్రజానీకానికి ముఖ్యంగా అటవీ ప్రాంతంలో నివసించే గిరిజన సోదరులకు తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో, తక్కువ దూరంలో, తమతమ అవసరాల నిమిత్తం జిల్లా కేంద్రాన్ని చేరుకునే వెసులుబాటు కలుగుతుంది.

వ్యవసాయం దాని అనుబంధ పరిశ్రమలైన టమోట తదితర కూరగాయల, మామిడి, నిమ్మ వంటి పండ్ల ప్రాసెసింగ్ యూనిట్లు, పాడి పరిశ్రమ, కోళ్ళ పరిశ్రమల స్థాపనకు మరింత అవకాశం ఏర్పడుతుంది.

అటవీ ఉత్పత్తుల ఆధారిత పరిశ్రమలైన కాగితం, చింతపండు, ఉసిరి, మాడపాకులతో విస్తర్ల తయారీ, కుంకుడు, సీకాయ వంటి పరిశ్రమల స్థాపనకు వీలు కలుగుతుంది.

అడవుల ఆధారంగా ఔషధ మొక్కల క్షేత్రాలను పెంచవచ్చు.

ఉద్యాన పంటలైన బత్తాయి, నిమ్మ, మామిడి, జామ, బొప్పాయి వంటి పండ్ల సీతల గిడ్డంగులను ఏర్పాటు చేయవచ్చు.

కంభం చెరువు ఆధారంగా పెరిగే చెరకు పంట అనుబంధంగా బెల్లం, పంచదార పరిశ్రమలు ఏర్పాటు చేయవచ్చు.

మొలాసిస్ ఉప ఉత్పత్తుల ఆధారంగా మరికొన్ని పరిశ్రమల స్థాపన, తద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పన చేయవచ్చు.

వ్యవసాయ, ఉద్యానవన, ఆయుర్వేద వైద్య కళాశాలల స్థాపన. పరిశోధన, అభివృద్ధి రంగాలు అభివృద్ధి చెందుతాయి. (తరువాయి 4లో...)

## మెరుగైన పోలీసింగ్ సేవలు అందించటమే లక్ష్యం
### జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 6)

పోలీస్ స్టేషన్లకు వచ్చే మహిళా ఫిర్యాదుదారుల పట్ల పాటించవలసిన ప్రవర్తన, ఫిర్యాదుల స్వీకరణ, వాటి సత్వర పరిష్కారంపై పోలీస్ సిబ్బందికి దిశా నిర్ధేశం చేశారు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్. ప్రజల మన్ననలు పొందుతూ మెరుగైన పోలీసింగ్ సేవలు అందించటమే లక్ష్యంగా గురువారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులతో జిల్లా ఎస్పీ పోలీస్ కార్యాలయంలో నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పోలీస్ స్టేషన్లకు వచ్చే మహిళా ఫిర్యాదుదారుల పట్ల పాటించవలసిన ప్రవర్తన, ఫిర్యాదుల స్వీకరణ, వాటి సత్వర పరిష్కారం తదితర అంశాలపై దిశా నిర్ధేశం చేశారు. ముఖ్యంగా ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్లో ఉమెన్ హెల్ప్ డెస్క్ (మహిళా సహాయక కేంద్రం) అనే బోర్డులను ఏర్పాటు చేయాలని, ప్రతి పోలీసు స్టేషన్లోని రిసెప్షన్ కేంద్రం వద్ద మహిళా కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ ఉండాలని, వచ్చిన మహిళా ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా మాట్లాడుతూ వారిని కూర్చోబెట్టి, మంచినీరు వంటి తగిన సదుపాయాలు కల్పించి వారి యొక్క సమస్యలను సావధానంగా తెలుసుకోవాలని, వారి ఫిర్యాదులను రిసెప్షన్ రిజిస్టర్ లో నమోదు చేసుకోవాలని, ఆయా ఫిర్యాదులపై వారికి రసీదు కూడా అందజేయాలని, ఫిర్యాదులు అందిన వెంటనే అది కారులకు తెలియజేయాలని, వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు ఉండాలని ఆదేశించారు. మహిళలు, పిల్లలపై వచ్చే ఫిర్యాదులపై అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వారి యొక్క ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు ప్రస్తుత స్టేటస్ తెలియపరచాలని (తరువాయి 4లో...)

## పీ4కు సంబంధించి నియోజకవర్గాల వారీగా కార్యాచరణ



### నిర్దేశించిన సమయంలోగా ప్రణాళికలు రూపొందిస్తాం
### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్‌కు తెలిపిన కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 6)

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన పది సూత్రాలతో సామాజిక, ఆర్థిక సాధికారత, స్థిరమైన అభివృద్ధిని సాధించే దిశలో భాగంగా జిల్లాలో పీ4 (పీపుల్, పబ్లిక్, ప్రైవేట్ పార్టిసిపేషన్) కార్యక్రమానికి సంబంధించి నియోజకవర్గాల వారీగా కార్యాచరణ ప్రణాళికలను నిర్దేశించిన సమయంలోగా రూపొందిస్తామని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ కు తెలియజేసారు. (తరువాయి 4లో...)

## జగన్ వి ఉత్తర కుమార ప్రగల్బాలు

### పెద్దిరెడ్డి కుటుంబ అక్రమాలపై మీడియాలో రాయని పేర్లను జగనే బయట పెట్టుకుంటున్నారు
### జగన్ గెలుస్తాడనే నమ్మకం లేకనే నేతలు వైసీపీని వీడుతున్నారు
### రాష్ట్ర సాంఘీ, సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఫిబ్రవరి 6)

గుమ్మడికాయ దొంగెవ్వరంటే జగన్ భుజాలు తడుముకుంటూ పెద్దిరెడ్డి కుటుంబ అక్రమాలపై మీడియాలో రాయని పేర్లను కూడా జగనే బయటపెట్టుకుంటున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం వెలగపూడి సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్ అండ్ జగన్ టీంలో తప్పెవ్వరు చేసినా శిక్ష తప్పదు. జగన్ అహంకారానికి ప్రజలు 11 సీట్లు ఇచ్చారు. జగన్ మానసిక పరిస్థితి (తరువాయి 4లో...)

## వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులుగా గుంటక



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 6)

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా జిల్లా జడ్పీటిసిల సంఘం అధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. కనిగిరి నియోజకవర్గంలో మంచి గుర్తింపు ఉన్న గుంటక తిరుపతిరెడ్డి పార్టీ అవిర్భావం నుండి పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా దద్దాలకు టిక్కెట్ ఇప్పించడంలో ప్రధాన పాత్ర పోషించారు. అప్పటి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఒంటెద్దు పోకడలను బహిరంగంగా ఎదుర్కొని స్థానికుడికే టిక్కెట్ ఇవ్వాలని అధిష్టానం వద్ద పట్టుబట్టారు. తన తోటి సహచరుడు హనుమంతునిపాడు జడ్పీటిసికి వైసీపీ ఎమ్మెల్యే టిక్కెట్ ఇప్పించడంలో సఫలీకృతులయ్యారు. గత ఎన్నికల్లో దద్దాల గెలుపు కోసం నిరంతరం కృషి చేశారు. మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి రాజకీయాల్లో ఉన్న సమయంలో ఆయన ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పర్యటించి ఆయన గెలుపుకు పాటుపడ్డ గుంటకకు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పట్టుంది. వైసీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ లను అప్పటి ఎమ్మెల్యే బుర్రా కనిగిరి నియోజకవర్గానికి తీసుకురావద్దని గుంటకను హెచ్చరించినా ఆయన ఖాతరు చేయలేదు. వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డిలను వెలిగండ్ల మండలానికి తీసుకువచ్చి తన సత్తా ఏంటో నిరూపించుకున్నారు. బుర్రా ఎమ్మెల్యేగా (తరువాయి 4లో...)

# మాది చేతల ప్రభుత్వం

పర్యాటకరంగ అభివృద్ధికి, జంతు ప్రదర్శనశాల ఏర్పాటుకు అవకాశాలు పుష్కలం.

జిల్లా ఏర్పాటుతో విశ్వవిద్యాలయాలు, వైద్యశాల, ఉపాధి పరిశ్రమలు, విమానాశ్రయం వంటి సౌకర్యాలు అందుబాటులోనికి వస్తాయి. వెలుగొండ ప్రాజెక్టు ఆధారంగా జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రం స్థాపించే అవకాశం కలుగవచ్చు.

భవన నిర్మాణ రంగం సత్వరాభివృద్ధి చెందుతుంది.

రవాణా, వ్యాపార, వాణిజ్య రంగాలలో మరింత అభివృద్ధి సాధించవచ్చు.

కొండ ప్రాంతాలలో పవన విద్యుత్ ఉత్పత్తి కేంద్రం విస్తారంగా ప్రభుత్వ బీడు భూముల్లో ఉన్నందున సౌరవిద్యుత్ తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

**డిమాండు :** మార్కాపురం కేంద్రంగా జిల్లా

నియోజకవర్గాలు : 5 యర్రగొండపాలెం, కనిగిరి, గిద్దలూరు, దర్శి, మార్కాపురం

**విస్తీర్ణం :** 11,500 చ.కి.మీ

**జనాభా :** 14.23 లక్షలు

**ప్రయోజనం :** ప్రత్యేకంగా జిల్లాగా ఏర్పాటు చేస్తే వెనకబడిన ప్రాంతమైన ఈ అయిదు నియోజకవర్గాల అభివఅద్ధి పైనే అధికారులు దఅష్టి పెట్టే వీలుంటుంది. దీంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపడతాయి.

**కొన్ని మండల కేంద్రాల నుంచి ఒంగోలు, మార్కాపురానికి దూరం (కిలోమీటర్లలో)**

| నియోజకవర్గం | ఒంగోలు | మార్కాపురం |
|---|---|---|
| యర్రగొండపాలెం | 133 | 47 |
| గిద్దలూరు | 142 | 57 |
| కనిగిరి | 80 | 61 |
| దర్శి | 60 | 56 |
| మార్కాపురం | 95 | 0 |

# మెరుగైన పోలీసింగ్ సేవలు అందించటమే లక్ష్యం



అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. వారికి సంబంధిత ముఖ్య చట్టాలు, ఈవ్ టీచింగ్, బాల్య వివాహాలు, మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలు అలాగే నూతన చట్టాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. పలు కేసులో బాధితులకు పరిహారాలు అదేవిధంగా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిసిఆర్బి సిఐ దేవ ప్రభాకర్, టిటిసి సీఐ షమీముల్లా, కమ్యూనికేషన్స్ సీఐ వెంకయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# పీ4కు సంబంధించి నియోజకవర్గాల వారీగా కార్యాచరణ



"స్వర్ణాంధ్ర - 2047" లక్ష్యసాధనలో భాగంగా పది సూత్రాలతో పీ4 ప్రణాళికల రూపకల్పనపై సెక్రటేరియట్ నుండి గురువారం సీ.ఎస్. వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం 10 సూత్రాలతో కూడిన ప్రణాళిక లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేస్తున్నదన్నారు. పీ4 (పీపుల్ , పబ్లిక్, ప్రైవేట్ పార్టిసిపేషన్) కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉగాది రోజున ప్రారంభిస్తారని, ఇందుకు సంబంధించి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి నిర్దేశించిన సమయంలోగా పంపాలని కలెక్టర్లకు చెప్పారు. ఇందుకోసం నియోజకవర్గ స్థాయిలో నోడల్ అధికారులను నియమించాలని, నోడల్ అధికారితోపాటు ఆరుగురు సభ్యులతో బృందాలను ఏర్పాటుచేసి ప్రజల అభిప్రాయాలను సేకరించాలన్నారు. ఎంఎస్ఎంఈ సర్వే ని వేగవంతం చేయాలనీ సీఎస్ చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి.ఆర్.వో.బి చిన ఓబులేసు, డి.పి.ఓ. వెంకట నాయుడు, డి.ఈ.ఓ. కిరణ్ కుమార్, జడ్పి సి.ఈ.ఓ. చిరంజీవి, జిల్లా పరిశ్రమల సంస్థ జి.ఎం. శ్రీనివాస రావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఇంచార్జ్ ఎస్.ఈ. బాల శంకర్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులుగా గుంటక

ఉన్నప్పుడే మీరు పార్టీ కార్యకర్తలు, నాయకుల పై కక్ష సాధింపు చర్యలు చేపడతున్నారని, మీకు టిక్కెట్ రాకుండా చేసేందుకు ఎంత దూరమైనా వెళతానని బుర్రాకే సవాల్ విసిరి తన సత్తా చూపారు. వైసీపీని బలోపేతం చేసేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని జిల్లా జడ్పీటిసిల సంఘం అధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి షణ్ముఖ వెలుగు ప్రతినిధికి తెలిపారు. పార్టీ ప్రధాన కార్యదర్శిగా సిఎస్‌పురంకు చెందిన ముత్యాల నారాయణరెడ్డి తో పాటు బత్తుల అంజయ్య, కోంద్రు నరసింహారావు, ఆదినారాయణరెడ్డి లకు పార్టీ పదవులు లభించాయి.

# జగన్ వి ఉత్తర కుమార ప్రగల్బాలు

బాగాలేనందునే ప్రస్తుతం 0.0లో ఉన్న వాడు 2.0అంటున్నాడు. జగన్ గెలుస్తాడనే నమ్మకం లేకనే నేతలు పార్టీని వీడుతున్నారు. వైసీపీని, జగన్ ని బంగాళాఖాతంలో ప్రజలు ఎప్పుడో కలిపేశారు. మేము గేట్లు తెరిస్తే ఎమ్మెల్యే లంతా కూటమిలో కి రావడానికి సిద్ధంగా ఉన్నారు. జగన్ అసెంబ్లీకి రావడం లేదంటే ఆయనకు ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధి లేనట్టే కదా. సూపర్ సిక్స్ గురించి మాట్లాడుతున్న జగన్ నవరత్నాలు ఎప్పుడు అమలు చేశారు. నాడు ఇచ్చిన హామీలు అమలు చేయనందుకే ప్రజలు జగన్ చొక్కా పట్టుకుంటారనే ప్రజల్లో రాకుండా పరదాల మాటున తిరిగారు. జగన్ లా మేం ప్రజలను మోసం చేయం, ప్రజలకిచ్చిన అన్ని హామీలు అమలు చేస్తామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# తొగరాముడిలో వేగంగా సీసీ రోడ్ల నిర్మాణం



**(షణ్ముఖ వెలుగు, దొరవారిసత్రం, ఫిబ్రవరి 6)**

తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలం మీజూరు సచివాలయం పరిధిలో ఉన్న తోగారాముడి గ్రామ పంచాయతీలో ఎస్సీ కాలనీ నందు పది లక్షలకు టీడీపీ స్థానిక నాయకులు నేతృత్వంలో సి.సి రోడ్ల నిర్మాణం పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. అధికారులు రోడ్ల నిర్మాణం పనులను తనిఖీ చేసి, రొడ్లు వేగంగా, నాణ్యతగా వెయిస్తున్న టిడిపి స్థానిక నాయకులు సచివాలయ ఇంజినీర్ అసిస్టెంట్ సమూల్ పాల్‌ను, అధికారులు అభినందించారు.

# బీజేపీలో చేరిన తటస్థ కుటుంబ సభ్యులు

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 6)**

పట్టణంలోని బెల్లంకొండ నగర్‌లోని మండల బిజెపి కార్యాలయంలో పొదిలి పట్టణానికి చెందిన ముస్లిం మైనార్టీ చెందిన కుటుంబాలు, ఎస్సీ, ఓసీ వర్గాలకు చెందిన (ఏ పార్టీలో లేని) తటస్థ వ్యక్తులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశానికి, రాష్ట్రానికి చేస్తున్న అభివృద్ధి పట్ల ఆకర్షితులై జిల్లా భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి సమక్షంలో పార్టీలో చేరారు. పొదిలి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాష ఆధ్వర్యంలో షేక్ జావిద్, షేక్ మొహమ్మద్ భాష, షేక్ పెన్షిత్, షేక్ హనీఫ్, షేక్ మజ్జహార్, జె రాహుల్ దేవ్, కే కృష్ణవేణి, ఎం నాగలక్ష్మి, ఎం అపర్ణ, తదితర కుటుంబాలకు చెందిన 20 మంది సభ్యులు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, పొదిలి మండల అధ్యక్షుడు దోర్నాల రమణారెడ్డి, పట్టణ అధ్యక్షులు యుద్ధం మహేష్, పువ్వాడ నారాయణ, కుప్పాల నవీన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలి

## - కర్లపాలెం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ - జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 6)**

పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ గురువారం కర్లపాలెం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి, క్రైమ్ రికార్డ్ లను తనిఖీ చేసినారు. స్టేషన్ పరిధిలో ఎక్కువగా జరిగే నేరాల గురించి ఆరాతీశారు. విచారణ దశలో వున్న కేసుల దర్యాప్తు పరిశీలించారు. పోలీస్ సిబ్బందితో వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరితో మాట్లాడి వారు నిర్వహిస్తున్న విధులు, శాఖపరంగా ఉన్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రికార్డులలో ఎప్పటికప్పుడు సమాచారాన్ని సక్రమంగా పొందుపరచాలన్నారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. శాఖ పరమైన సమస్యలను స్వయంగా తెలపవచ్చునని, సమస్యల పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విచారణ దశలో ఉన్న కేసులను వేగవంతంగా దర్యాప్తు చేసి కేసుల పెండెన్సీని తగ్గించాలన్నారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు సిసిటిఎన్ఎస్ లో అప్లోడ్ చేయాలన్నారు. స్టేషన్ పరిధిలో ఉన్న పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. వారి జీవనశైలి, ఎవరైన కొత్త వ్యక్తులను కలుస్తున్నారా,ఏదైన నేరానికి పాల్పడడానికి అవకాశం ఉందా వంటి సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకొని, వారు నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో 216వ జాతీయ రహదారి వెళుతున్నందున రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు హైవే అధికారులను కోఆర్డినేట్ చేసుకొని గతంలో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్న, రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోవడానికి అవకాశం ఉన్న ప్రదేశాలలో బ్లింకింగ్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. మరికొన్ని ప్రదేశాలలో రేడియం స్టిక్కర్లు అతికించిన డ్రమ్ములను జిగ్ జాగ్ లో ఏర్పాటు చెయ్యాలన్నారు. పాదచారులు హైవే దాటే ప్రదేశాలలో జీబ్రా క్రాసింగ్ లైన్లు వేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు మృత్యువాత పడుతున్నారన్నారు. దీనికి ప్రధాన కారణం ద్విచక్ర వాహనాల పై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించకపోవడమే, కనుక ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి హెల్మెట్ యొక్క ప్రాధాన్యత అర్థమయ్యే రీతిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు. నేరాలు ఛేదించడంలో, నియంత్రించడంలో సీసీ కెమెరాలు పాత్ర కీలకమన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి ఒక్క గ్రామంలో, కూడళ్లలో, ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించి స్వతహాగా వారే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చైతన్యం తీసుకురావాలన్నారు. దొంగతనాలు ఇతర ప్రాపర్టీ నేరాలను నియంత్రించడానికి గస్తీని ముమ్మరం చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయడానికి నిర్మానుష్య ప్రాంతాలలో, ముఖ్యమైన ప్రదేశాలలో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిఎస్పీ అభిషేక్, బాపట్ల రూరల్ సర్కిల్ సిఐ హరికృష్ణ, కర్లపాలెం ఎస్ఐ రవీంద్ర, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.








# ఏక సభ్య కమిషన్ చైర్మన్‌ని కలిసిన ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్




**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఫిబ్రవరి 6)**

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై నియమించిన ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాను కలిసి వర్గీకరణ అంశంపై వినతి పత్రం సమర్పించారు ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్. అనంతరం ఆయన మాట్లాడుతూ తర తరాలుగా ఎస్సీ సామాజికవర్గంలో వర్గికరణ లేకపోవడం వలన మాదిగలు ఆర్దికంగా, సామాజిక రాజకీయంగా వెనుకపడి వున్నారని కమీషన్ చైర్మన్‌కి వెళ్ళడించారు. పేరుకి ఎస్సీలైన 100 శాతంలో 10 శాతంకే ఎస్సీ మాదిగలు రిజర్వేషన్ ఫలాలు దక్కుతున్నాయని, భవిష్యత్ లో మాదిగ సామాజిక వర్గానికి న్యాయం చేకూరేలా మీ కమీషన్ ద్వారా ఎస్సీ వర్గీకరణ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# సరళా దేవి నగర్ వాసులకు ఇళ్ల పట్టాలివ్వాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 6)**

ఒంగోలు నగర పరిధిలోని పేర్నమిట్టలో 48వ డివిజన్ పరిధిలోని సరళా దేవి నగర్ వాసులకు వెంటనే నివేశిత స్థలాల పట్టాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్ చేశారు. సరళా దేవి నగర్ సిపిఐ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ సరళా దేవినగర్ వాసులు గత 20సంవత్సరాలకు పైగా వివాద రహిత భూమిలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు. కాలనీకి అధికారులు విద్యుత్ సౌకర్యం, తాగునీరు అందిస్తున్నారు. ప్రభుత్వం ఈపాటికి భూములేని పేదలకు నివేశిత స్థలాలు ఇస్తామని ప్రకటన చేసిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సరేనా దేవి నగర్ వాసులకు వారు నివాసం ఉంటున్న స్థలాలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ముత్తని అంజయ్య, అనంతలక్ష్మి, కైలా అజయ్, ఇస్తర్ల నరసింహ, రమేష్, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి గొట్టిపాటితో గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధుల భేటి






**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఫిబ్రవరి 6)**

రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌తో గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు, ఉమ్మడి ప్రకాశం జిల్లా గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం అమరావతిలోని ఆయన ఛాంబర్‌లో భేటీ అయ్యారు. గ్రానైట్ వ్యాపారానికి సంబంధించి పలు సమస్యలను మంత్రి గొట్టిపాటి దృష్టికి తీసుకు వచ్చారు. ప్రతినిధులు-కూలీల కొరత, తగ్గిన ఎగుమతులు, గిట్టుబాటు ధర లేకపోడం వంటి పలు అంశాలపై చర్చ-అందరికీ ఉపయుక్తంగా మరింత పారదర్శకంగా పారిశ్రామిక విధానం అమలు చేయాలని మంత్రిని కోరారు పలువురు వ్యాపారులు-గ్రానైట్ పరిశ్రమకు సంబంధించి విద్యుత్ తో పాటు వివిధ రకాల పారిశ్రామిక రాయితీలను కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు మంత్రి గొట్టిపాటి.


# కలెక్టర్ అరుణ్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసిన గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్



(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, ఫిబ్రవరి 6)
పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు ని గురువారం గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్ మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.


# పొదిలి బ్యాడ్మింటన్ క్లబ్ ప్లేయర్స్ ఆధ్వర్యంలో పురుషుల డబుల్స్ పోటీలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 6)




పట్టణంలోని విశ్వశాంతి స్కూల్ ఆవరణలో ఈ నెల 8వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు పురుషుల డబుల్స్ షటిల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పొదిలి బ్యాడ్మింటన్ క్లబ్ నిర్వహకులు రహమాన్, నాగేశ్వరరావు, తిరుపతిరెడ్డిలు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే వారు వారి పేర్లను ముందుగానే తెలియజేసి రూ.300 ఎంట్రీ ఫీజు చెల్లించాలన్నారు. పురుషుల డబుల్స్ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.10 వేలు జనసేన నాయకులు హల్చల్ జహీర్, ద్వితీయ బహుమతి రూ.7 వేలు వైసీపీ మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బాని, తృతీయ బహుమతి రూ.5 వేలు టిడిపి ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు జ్యోతి మల్లిఖార్జున, నాల్గవ బహుమతి రూ.3 వేలు టిడిపి 9వ వార్డు కన్వీనర్ వీరిశెట్టి సురేష్‌లు ఇవ్వనున్నట్లు తెలిపారు. అదే విధంగా 50 ప్లస్ డబుల్స్ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.6 వేలు ఎం నాగేశ్వరరావు, స్కూల్ అసిస్టెంట్, ద్వితీయ బహుమతి రూ.4 వేలు వైసీపీ యూత్ లీడర్ ముల్లా ఆరిజ్ అహమ్మద్, తృతీయ బహుమతి రూ.3 వేలు ఎన్ఎస్ఎం ఫుట్‌వేర్స్ నిర్వహకులు షేక్ నన్నేసా అందిస్తారని తెలిపారు. పోటీలలో పాల్గొనే వారికి టీషర్ట్‌ను పొదిలి జనసేన పార్టీ నాయకులు హల్చల్ జహీర్ అందించనున్నట్లు వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు 8వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటల లోపు క్రీడా ప్రాంగణంకు చేరుకోవాలని తెలిపారు.

# మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 9న ఉచిత మెగా మెడికల్ క్యాంపు



మానవత
స్వచ్ఛంద సేవా సంస్థ (శాంతి జీవనం)
రి. నెం. 402/2004
వ్యవస్థాపకులు : ఎన్. రామచంద్రారెడ్డి
కేంద్ర నియంత్రణ కమిటి చైర్మన్
సెల్ : 9291111108

పొదిలి, కొనకనమిట్ల మరియు మర్రిపూడి మండలాల ప్రజానీకానికి గొప్ప శుభవార్త !!!

"మానవత" స్వచ్ఛంద సేవా సంస్థ, పొదిలి వారి ఆధ్వర్యములో....
ఎయిమ్స్ హాస్పటల్, ఒంగోలు వారి సౌజన్యంతో...
ఉచిత మోగా మెడికల్ క్యాంప్

స్థలము :
S.S.N. జూనియర్ కళాశాల, విశ్వశాంతి స్కూల్ ఆవరణము, కాలేజిరోడ్, విశ్వనాథపురం, పొదిలి.
తేది. 09-02-2025 ఆదివారము ఉదయము గం. 9-00 లకు

వైద్యబృందం :

| | |
|---|---|
| డా॥ వి. నీరజ M.D.(GEN), DM (Neurology) తల, మెదడు, వెనుముక, పక్షవాతము ఫిట్స్ మరియు నరముల వైద్య నిపుణులు | డా॥ జి. రవికుమార్, M.S. (Ortho) ఎముకల, కండరాలు మరియు కీళ్ళ శస్త్ర వైద్యనిపుణులు |
| డా॥ బి. రామలింగేశ్వరరావు MBBS, DA( anae), IDCCM, Dip. Diabetology క్రిటికల్ కేర్, అనస్థీషియా బి.పి. మరియు షుగరు వ్యాధి నిపుణులు | డా॥ పి. విజయేంద్ర M.S. జనరల్ సర్జన్ జనరల్ మరియు ల్యాప్రోస్కోపిక్ సర్జన్ |
| డా॥ బి.వి. రమణారెడ్డి MBBS, DNB (Gen Medicine) Dip (Diabetes) Fellow in Intensive Care Medicine. బి.పి., షుగరు, థైరాయిడ్, గుండె, ఊపిరితిత్తులు, విష జ్వరాలు, గ్యాస్ట్రబుల్ నరముల బలహీనత మరియు పక్షవాత జబ్బుల వైద్యనిపుణులు | డా॥ డి. శ్రీనివాసరావు M.D. (Pediatrics) పుట్టిన మరియు చిన్న పిల్లల వైద్యనిపుణులు |
| | డా॥ ఎస్. వరప్రసాద్ MD(Gen) DM, నెఫ్రాలజీ కిడ్నీ వ్యాధి నిపుణులు |
| | డా॥ ప్రవళిక రెడ్డి BPT, MPT, MIAP ఫిజియోథెరపిస్ట్ |

స్పెషలిస్టు వైద్య బృందంచే పరీక్షలు నిర్వహించెదరు
అవసరమైన వారికి షుగరు, బి.పి. ఇ.సి.జి. ఉచితముగా పరీక్షలు చేయబడును.
అంతేకాకుండా పేషంట్లకు మందులు కూడా ఉచితముగా అందించబడును.
పేషంట్లకు భోజన వసతి కల్పించినవారు :
పొదిలి మండలం, గురుగుపాడు వా॥లు
బీరం రాజమోహన రెడ్డి (రాజన్న ఛారిటబుల్ ట్రస్ట్, ఒంగోలు)
ఇంతటి గొప్ప అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని ఉచిత మెగా మెడికల్ క్యాంపును విజయవంతం చేయవలసినదిగా కోరడమైనది.

గమనిక : మానవత్వం కలిగిన రక్తదాతలు అవసరమైన సమయములో రక్తాన్ని ఇవ్వడానికి సహకరించేవారు మీ బ్లడ్ గ్రూపింగ్ ఉచితముగా చేయించుకొన్నచో మీకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వబడును. కావున యువకులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని రక్తదాతలుగా పేర్లు నమోదు చేసుకోండి.

ఇట్లు
"మానవత" స్వచ్ఛంద సేవా సంస్థ
పొదిలి.

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 6)
మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 9 ఆదివారం ఉదయం 9 గంటల నుంచి ఉచిత మెగా మెడికల్ క్యాంపును ఒంగోలు ఎయిమ్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో నిర్వహించనున్నట్లు పొదిలి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఎస్ఎస్ఎన్ జూనియర్ కాలేజీ, విశ్వశాంతి స్కూల్ ఆవరణలో ఉదయం ఈ మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ మెడికల్ క్యాంపు నందు ప్రముఖ వైద్యులు డాక్టర్ వి నీరజ, డాక్టర్ బి రామలింగేశ్వరరావు, డాక్టర్ బివి రమణారెడ్డి, డాక్టర్ జి రవికుమార్, డాక్టర్ పి విజయేంద్ర, డాక్టర్ డి శ్రీనివాసరావు, డాక్టర్ ఎస్ వరప్రసాద్, డాక్టర్ ప్రవళిక రెడ్డి, తదితరులు వైద్య సేవలు అందిస్తారన్నారు. ఈ క్యాంపు నందు అవసరమైన వారికి షుగర్, బిపి, ఇసిజి పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా రోగులకు మందులు కూడా ఉచితంగా అందిస్తారన్నారు. ఈ మెడికల్ క్యాంపును పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిటీ సభ్యులు కోరారు.

## మార్కెట్‌కు మౌలిక వసతుల కల్పన

# ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 6)
ఒంగోలు కూరగాయల మార్కెట్‌లో మీరంతా బాగా వ్యాపారాలు చేసుకునేలా పూర్తి స్థాయిలో వసతులు కల్పిస్తానని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు హామీ ఇచ్చారు. ఒంగోలులోని కూరగాయల మార్కెట్‌ను ఎమ్మెల్యే క్షుణంగా పరిశీలించారు. షాపుల్లో వ్యాపారాలు చేసుకునే వారితో మాట్లాడారు. కూరగాయల మార్కెట్‌కు సంబంధించి మ్యాప్‌ను పరిశీలించారు. అనంతరం వ్యాపారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో దామచర్ల పాల్గొన్నారు. ముందుగా ఏఐటియూసి నాయకుడు ఆర్.వెంకట్రావు, సీఐటీయూ నాయకుడు చీకటి శ్రీనివాసరావులు కూరగాయల మార్కెట్‌లో వ్యాపారుల ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పలువురు వ్యాపారులు కూడా తమ సమస్యలను జనార్దన్ రావుకు చెప్పుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ కూరగాయల మార్కెట్‌లో కొంతమంది రోడ్డు పైనే తోపుడు బండ్లు పెట్టుకొని వ్యాపారాలు చేసుకుంటుండటం వల్ల లోపల షాపుల్లో ఉన్నవారికి వ్యాపారాలు జరగడంలేదని తనకు తెలిపారన్నారు. కూరగాయల మార్కెట్ ను స్ట్రీమ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎండకు, వానకు గొడుగులు, తాటాకులు పెట్టుకొని ఇబ్బంది పడకుండా మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. కూరగాయల వ్యాపారులంతా ఒకవైపు, ఆకు కూరల వ్యాపారులు ఒకవైపు, పూలు అమ్ముకునే వ్యాపారులు ఒకవైపు.. ఇలా ఒకచోట ఉంచడం వల్ల అందరికీ మంచిగా వ్యాపారాలు జరుగుతాయని జనార్దన్ రావు తెలిపారు. 2014 నుండి 2019 వరకు కూరగాయల మార్కెట్ లో వ్యాపారాలు చేసుకునేవారు అద్దెలు బకాయిలు లేకుండా సక్రమంగా కడుతూ వచ్చారన్నారు. గడచిన ఐదేళ్ల కాలంలో అద్దె బకాయిలు చెల్లించక పోవడంతో వడ్డీతో కలిపి 17 కోట్లకు చేరిందన్నారు. బకాయిలు రద్దు చేయడం, ఒన్ టైమ్ సెటిల్మెంట్ తన పరిధిలో లేదని, ప్రభుత్వ పాలసీ కాబట్టి, ఈ విషయాన్ని ముఖ్యమంత్రితో మాట్లాడతానని భరోసా ఇచ్చారు. తనకు పార్టీలతో సంబంధం లేదని, రాజకీయాలు అనేవి ఎన్నికల వరకు మాత్రమే ఉంటాయని దామచర్ల స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, కార్పొరేటర్ శైలజ, తెలుగుదేశం పార్టీ ఒంగోలు నగర అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు, నాయకులు బండారు మదన్, గుంటూరు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.









# ప్రతి రైతుకు మద్దతు ధర కల్పించేందుకు చర్యలు

- రైతులు సూచించిన సమస్యల పరిష్కారానికి కృషి
- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పక్కాగా ఏర్పాట్లు - జాయింట్ కలెక్టర్ కె కార్తీక్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 6)



జిల్లాలో వరి పంట కోతలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రతి రైతుకు కూడా మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ చెప్పారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్లపై రైతు సంఘాల నాయకులు, రైతులతో జేసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు పలు సమస్యలను జేసీ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలని విన్నవించారు. ప్రధానంగా రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కల్పించాలని, రైతుసేవా కేంద్రాల్లోనే తేమ శాతం నిర్ధారించి, ఆ ధాన్యాన్ని మిల్లర్లు తీసుకునేలా చూడాలని, లోడిరగ్ సమయంలో ఎక్కువసేపు వేచి వుండకుండా చూడాలని కోరారు. ధాన్యం డబ్బులను కూడా ప్రభుత్వం ఆలస్యం లేకుండా వెంటనే చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరారు. గత ప్రభుత్వం హమాలీ, రవాణా ఖర్చులను రైతులకు చెల్లించలేదని, వెంటనే ఆ డబ్బులు చెల్లించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. మిల్లర్లు, దళారులు ధాన్యం ధరలు తగ్గించి కొనుగోలు చేసే చర్యలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. కోతల సమయంలో గన్నీ బ్యాగులు అందుబాటులో వుంచాలని విన్నవించారు. ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు మొబ్కెల్ డయ్యర్లను సమకూరిస్తే రైతుకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు సూచించిన అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడ్తామన్నారు. ప్రతి గింజను కూడా మద్దతు ధర కంటే తక్కువ కాకుండా కొనుగోలు చేయించడమే లక్ష్యంగా అధికారయంత్రాంగం పనిచేస్తుందన్నారు క్షేత్రస్థాయిలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అధికారులు పరిశీలించి ధాన్యం ధరలను పర్యవేక్షిస్తారన్నారు. వ్యవసాయశాఖ, పౌర సరఫరాలశాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని చర్యలు చేపట్టామన్నారు. తేమ శాతాన్ని కూడా రైతు సేవా కేంద్రాల్లోనే నిర్ధారించి మిల్లర్లు కొనుగోలు చేసేలా చూస్తామన్నారు. గన్నీ బ్యాగులు సరిపడ అందుబాటులో ఉంచుతామన్నారు. జిల్లాలో ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా మద్దతు ధరకే ధాన్యం అమ్ముకునేలా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, సివిల్ సప్లయిస్ డిఎం లక్ష్మీనరసింహారావు, రైతు సంఘ నాయకులు కోటిరెడ్డి, మల్లారెడ్డి, రాధాకృష్ణమనాయుడు, శ్రీనివాసులు, వెంకట రమణయ్య, వెంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# స్వార్థం కోసం వైసీపీ కార్పొరేటర్లు పార్టీని వీడారు

**కాకాణి గోవర్ధన్‌రెడ్డిని విమర్శించే స్థాయి రూప్‌కుమార్ యాదవ్‌కు లేదు**

**తనపై ఎన్ని దౌర్జన్యాలు చేసిన భయపడే ప్రసక్తే లేదు**

**కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్**




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 6)
నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఎన్నిక సందర్భంగా వైసీపీ గుర్తుపై 54 మంది కార్పొరేటర్లు ఎన్నికయ్యారు. ఎన్నికైన కార్పొరేటర్లు వేరే పార్టీలో చేరాలంటే రాజ్యాంగం ప్రకారం రాజీనామా చేసి వేరే పార్టీలో చేరాలి. అలా కాకుండా స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ విప్పును ధిక్కరించి డిప్యూటీ మేయర్ ఎన్నికకు సహకరించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅలా కాకుండా వారి సభ్యత్వం రద్దు కాకుండా డిప్యూటీ ఎన్నికకు కార్పొరేటర్లు సహకరించారన్నారు. డిప్యూటీ మేయర్ ఎన్నిక ముందు రోజు జిల్లా జాయింట్ కలెక్టర్ ను కలిసి రాజీనామా ఇస్తున్నామని చెప్పడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవ చేశారు. వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని విమర్శించే స్థాయి రూప్ కుమార్ యాదవ్ కు లేదన్నారు. పదేపదే మాజీ మంత్రి ప్రసన్న కుమార్ రెడ్డిని జిల్లాలోని కొంతమంది సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులను విమర్శిస్తున్నారని వారిని విమర్శించే అర్హత లేదన్నారు. 54 మంది కార్పొరేటర్లు కేవలం స్వార్థంతోనే వైఎస్ఆర్సిపి గుర్తుపై గెలిచి టిడిపికి మద్దతు పలికారన్నారు. ఇప్పటికైనా వారి చేత రాజీనామా చేయించి తిరిగి ఎన్నికకు సిద్ధం కావాలన్నారు. తనపై ఎన్ని దౌర్జన్యాలు చేసిన భయపడే ప్రసక్తే లేదన్నారు. కార్పొరేటర్లు ఆయా డివిజన్లో అభివృద్ధి చేయాలంటే అధికార పార్టీ ఉండాల్సిన అవసరం లేదన్నారు. దీనిపై త్వరలో న్యాయస్థానం లో రిట్టు వేస్తామని తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజ్యసభ విషయంలో వైఎస్ఆర్సిపి రాజ్యసభ సభ్యులను రాజీనామా చేయించి తిరిగి ఎన్నికలకు సిద్ధం చేశారన్నారు. అదే తరహాలో కార్పొరేషన్‌లో ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వైఎస్ఆర్సిపి గుత్తుపై గెలిచిన వారిని దగ్గరికి తీసుకోవడం వారి వివేకాయానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ చాపల వంశీ కృష్ణకు వాసవి క్లబ్ ఒంగోలు విజన్, ఒంగోలు సిటిజన్ సభ్యుల సన్మానం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 6)
డాక్టర్ చాపల వంశీకృష్ణ గత 15 సంవత్సరాలుగా పేద ప్రజల కోసం వైద్య రంగంలో చేస్తున్న విశేష కృషిని అభినందిస్తూ వాసవి క్లబ్ ఒంగోలు విజన్ , ఒంగోలు సిటిజన్ సభ్యులు డాక్టర్ చాపల వంశీకృష్ణని ప్రత్యేకంగా అభినందించారు. శ్రీరామ్ హాస్పిటల్‌లో జరుగుతున్న మొదటి గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించి ప్రజలకు అందిస్తున్న వివిధ రకాల ఉచిత వైద్య సేవలను కొనియాడారు. అనంతరం డాక్టర్ వంశీ కృష్ణని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు పుస్తకాలు, బహుమతులు, బస్సు పాసులు, స్టడీ సర్కిళ్లు నిర్వహిస్తూ విద్యా వైద్య రంగాలలో డాక్టర్ వంశీ కృష్ణ గారు చేస్తున్న సేవలు అందరికీ స్ఫూర్తి దాయకం కావాలని ఆకాంక్షించారు. గత 15 సంవత్సరాలుగా ప్రతి నెల మొదటి గురువారం శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడుతుందని, ఈ వైద్య శిబిరం నందు అన్ని రకాల వ్యాధులకు, అన్ని డిపార్ట్ మెంట్ నుండి ఓపి ఉచితంగా చూడటమే కాకుండా బిపి, షుగర్, థైరాయిడ్, ఈసీజీ , గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ లాంటి 11 వివిధ రకాల విలువైన పరీక్షలు ఉచితంగా చేయబడుతున్నాయని తెలిపారు. కొన్ని వేల మంది ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని గత 15 సంవత్సరాలుగా వినియోగించుకుంటున్నారు అని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ చాపల వంశీకృష్ణ తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో సేవలందిస్తున్న స్పెషలిస్ట్ డాక్టర్లు ప్రముఖ స్త్రీ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ చాపల శాంత కుమారి, జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ ధీరజ్ బాబు , ఊపిరితిత్తుల వ్యాధి నిపుణులు డాక్టర్ కుమార్ వర్మ,జనరల్ సర్జన్ డాక్టర్ జేరుష జాస్మిన్, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పసుపులేటి సుధీర్ కుమార్, ముక్కు చెవి గొంతు వైద్య నిపుణులు డాక్టర్ సందీప్, దంత వైద్య నిపుణులు డాక్టర్ సరయు, ఎమర్జెన్సీ ఫిజీషియన్ డాక్టర్ పల్లవ్, ఫిజియోథెరపీ డాక్టర్ ఏడుకొండలని, అలాగే ఎముకల పట్టుత్వ సాంద్రత ఊపిరితిత్తుల సామర్థ్యం పరీక్ష పాదాల నరాల స్పర్శ పరీక్ష నిర్వహించే టెక్నీషియన్లను, వైద్య సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. వాసవి క్లబ్ ఒంగోలు విజన్ అధ్యక్షులు పబ్బిశెట్టి రాజేష్, శివ,వాసవి క్లబ్ ఒంగోలు సిటిజన్ అధ్యక్షులు బి.శ్రీనివాసరావు , వైస్ గవర్నర్ రంగనాథ్ ,నేరెళ్ల శ్రీనివాసరావు, అరవింద లక్ష్మి , కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా కృష్ణ చైతన్య జూనియర్ కళాశాలల వార్షికోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 6)

నెల్లూరు అనిల్ గార్డెన్స్‌లో కృష్ణ చైతన్య జూనియర్ కళాశాలల (జూనియర్స్) యాన్యువల్ డే సెలబ్రేషన్స్ కృష్ణ చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డి , విద్యాసంస్థల డైరెక్టర్ రాణా ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ విజయ భాస్కరరావు, మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులను కళాశాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. అకాడమిక్ పరీక్షల్లో రాణించిన విద్యార్థులకు, అతిథులు, మొమెంటోలు అందజేసి సత్కరించారు. ఈ రోజు తమ కళాశాలల వార్షికోత్సవ వేడుకలకు, విఎస్‌యు వైస్ ఛాన్సలర్ విజయభాస్కరరావు, సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ, విచ్చేయడం ఎంతో సంతోషకరమని విద్యాసంస్థల ఫౌండర్, చైర్మన్ డాక్టర్ ఆర్‌వి కృష్ణారెడ్డి తెలిపారు. కృష్ణ చైతన్య విద్యాసంస్థలు దినదినాభివృద్ధికి విక్రమ సింహపురి యూనివర్సిటీ అందిస్తున్న సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. అతిథులు అందించిన విలువైన, సూచనలు, విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో అలరించారు.. విద్యార్థుల డాన్సులు.. ఎంతగానో ఆలోచించాయి. ఈ సందర్భంగా వి ఎస్ యూ వైస్ ఛాన్స్ లర్ విజయ భాస్కర్ రావు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి తల్లిదండ్రులకు మంచి పేరు..తీసుకురావాలన్నారు. యువత లక్ష్యాన్ని.. నిర్దేశించుకుని జీవితంలో ముందడుగు వేయాలన్నారు. లక్ష్యసాధన దిశగా ముందు అడుగు వేసేవారు.. ప్రణాళిక బద్ధంగా.. విద్యాభ్యాసాన్ని పూర్తి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో విక్రమసింహపురి యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఫార్మసీ, ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించామని తెలిపారు. ఈ సందర్భంగా జెడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఎంతోమంది మహనీయులు.. పుట్టిన జిల్లా నెల్లూరు జిల్లా అని పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా.. అమరజీవి పొట్టి శ్రీరాములు, తిక్కన సోమయాజులు, నడయాడిన నేల అని గుర్తు చేశారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు పొట్టి శ్రీరాములు.. త్యాగాలను గుర్తించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ వారి వారి వృత్తుల్లో.. దేశానికి సేవ చేస్తూ .. ప్రజలందరికీ స్ఫూర్తినిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులు.. ఇతను నా బిడ్డ అని చెప్పుకునే విధంగా ఎదగడం .. మనం చదువుకున్న పాఠశాల లేదా కళాశాలకు మనం అతిథిగా వెళ్లడం.. మన..సంతకాన్ని ఆటోగ్రాఫ్ లా . ఇతరులు తీసుకునేలా ఎదగడం.. ఈ మూడు లక్ష్యాలుగా విద్యార్థులు నిర్దేశించుకున్నట్లయితే.. వారు జీవితంలో తప్పక విజయం సాధిస్తారని తెలిపారు. విద్యార్థులు... సోషల్ మీడియాను అవసరం ఉన్నంత మేరకే వినియోగించుకుంటూ.. పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. ఏపీజే అబ్దుల్ కలాం తనకు స్ఫూర్తినిచ్చిన మహనీయుడని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు మహనీయుల.. చరిత్ర తెలుసుకొని.. వారి అడుగుజాడల్లో.. నడవాలన్నారు. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తమ కళాశాల వార్షికోత్సవ వేడుకలకు.. సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ గారు, వి ఎస్ యు వైస్ ఛాన్స్ లర్ విజయభాస్కర రావు విచ్చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు అతిథులు ఇచ్చిన సందేశం.. ఎంతో విలువైనదని పేర్కొన్నారు. విద్యార్థులు .. భావి భారత పౌరులుగా.. ఎదిగేందుకు.. వారిచ్చిన.. స్ఫూర్తి ఎనలేనిదన్నారు. లక్ష్మీనారాయణ నిజాయితీ గల అధికారిగా.. పేరు పొంది ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఎంత ఎదిగిన ఒదిగుండాలన్న.. భావన లక్ష్మీనారాయణని చూస్తే అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్లు రామాంజనేయులురెడ్డి, రాంగోపాల్ రెడ్డి, పాయసం రమేష్, ఏఒ హరి, చిరంజీవి, సుధారాణి, అన్ని క్యాంపస్‌ల ప్రిన్సిపల్స్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులు తనిఖీ చేసిన సీఐ సోమశేఖర్





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 6)

స్థానిక పోలీస్ స్టేషను గురువారం సీఐ జి.సోమశేఖర్ పలు రికార్డులను పెండింగ్ కేసులను తనిఖీ చేశారు. ఎస్సై అనుక్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్‌తో సమావేశం నిర్వహించారు. పోలీస్ సిబ్బంది యొక్క పనితీరును, తెలుసుకున్నారు. పేకాట, అక్రమ మద్యంపై నిఘా ఉంచాలని, ఆటోలు, ట్రాక్టర్, ద్విచక్ర వాహదారులకు భద్రతల గురించి సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల కోసం పనిచేయండి

## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి






(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 6)

సచివాలయ ఉద్యోగులు ప్రజల కోసం పనిచేయాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సిబ్బదికి సూచించారు. గురువారం మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెంకటాచలం మండలం ఇడిమేపల్లి సచివాలయంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమిరెడ్డి. రికార్డులు పరిశీలించడంతో పాటు పలువురు ఉద్యోగులు అందుబాటులో లేకపోవడంపై ఆరా తీసారు. ప్రతి ఒక్కరూ సక్రమంగా విధులు నిర్వర్తించడంతో పాటు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సూచించారు. ప్రధానంగా గిరిజనులతో పాటు ఇతర వర్గాల్లోని నిరుపేదలు 100 శాతం మందికి ఆధార్ కార్డులు అందేలా చూడాలని సోమిరెడ్డి సూచించారు.

# బీసీల జీవితాల్లో సరికొత్త సువర్ణ అధ్యాయం

## ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ బాబు, ఎమ్మెల్యే ఇంటూరిలకు కృతజ్ఞతలు

## తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి అమ్మనబ్రోలు రమేష్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 6)

బీసీలకు నామినేటెడ్ పదవులలో 34 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ తీర్మానం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, నారా లోకేష్ బాబుకి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి కృత్ఞతలు తెలిపారు తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి అమ్మనబ్రోలు రమేష్. బీసీలకు తొలిసారి రిజర్వేషన్ ఇచ్చిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కగా, స్థానిక సంస్థల్లో బీసీ లకు 34 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత నారా చంద్రబాబుది అన్నారు. తాత ఆశయాలు, తండ్రి ఆలోచనలు పుణికి పుచ్చుకున్న నారా లోకేష్ బాబు యువగళంలో ఇచ్చిన “బీసీ లకు 34 శాతం నామినేటెడ్ పదవులు” హామీ నెరవేర్చి బీసీల జీవితాల్లో సరికొత్త సువర్ణ అధ్యాయం లిఖించారు. “బీసీ లకు 34 శాతం నామినేటెడ్ పదవుల” తీర్మానం తో తెలుగుదేశం పార్టీ బీసీ ల పార్టీ అన్న విషయం మరోమారు రుజువైందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ను 34 శాతం నుండి 24 శాతానికి కుదించి 16860 మంది బీసీ లను రాజ్యాంగ బద్ధ పదవులకు దూరం చేసిన పాపం వైసీపీది. 139 కులాలకు 56 కార్పొరేషన్‌లను హడావుడి గా ఏర్పాటు చేసి బీసీల అభివృద్ధికి ఒక్క రూపాయి నిధి కేటాయించకుండా బీసీ లను దగా చేసిన ఘనత వైసీపీ ది. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం మొదలు పెట్టిన బీసీ భవన్ లను వైసీపీ అధికారం లోకి వచ్చాక కక్ష పూరితంగా అడ్డుకున్నారు. 5 ఏళ్ల పాలన లో బీసీ భవన్‌ల నిర్మాణాలను పూర్తి చేయలేకపోయారు. బీసీ లను ఓటు బ్యాంకు లా చూడకుండా, వారిని రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా గౌరవ ప్రదమైన స్థానాల్లో చూడాలనే మంచి ఉద్దేశం తో నారా లోకేష్ బాబు “బీసీ లకు 34 శాతం నామినేటెడ్ పదవుల” హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ ని నెరవేర్చుతూ బీసీ లకు 34 శాతం నామినేటెడ్ పదవుల తీర్మానం చేయించడం నారా లోకేష్ బాబు గారి నాయకత్వ పటిమ కు నిదర్శనం. ఇదేవిధంగా మన కందుకూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బీసీలను నియోజకవర్గ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి పదవులకు బీసీలను నామినేట్ చేస్తూ బీసీలకు గొప్ప అవకాశాలు కల్పిస్తున్న ఇంటూరి నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉద్యాన పంటలకు ఇక పై మరింత ప్రోత్సాహం

## తిమ్మాయపాలెంలో ఉద్యాన పంటలు పరిశీలించిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు




(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 6)

రాష్ట్రంలో ఉద్యాన పంటలకు కూటమి ప్రభుత్వం రూపంలో ఇకపై మరింత ప్రోత్సాహం లభించనుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను కూడా అనుసంధానం చేసి పండ్లతోటల రైతులకు మేలు చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా పేర్కొన్నారు. ఆ దిశగానే పండ్ల తోటల పెంపకానికి ఉద్యానశాఖ ప్రోత్సాహకాలు అందిస్తోందని, సమీకృత ఉద్యాన మిషన్ పథకం ద్వారా వివిధ రకాల తోటలు, కూరగాయలకు రాయితీని అందిస్తూ ఔత్సాహికులను ముందుకు తీసుకెళ్తుందన్నారు. వినుకొండ మండలం తిమ్మాయపాలెంలో గురువారం డ్రాగన్, జమ సాగును చీఫ్ విప్ జీవీ సందర్శించారు. రైతు అడపాల రామకృష్ణ సాగు చేసిన డ్రాగన్ ఫ్రూట్, జమచెట్లు పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. సంప్రదాయ పంటలు పక్కనపెట్టి... కొందరు రైతులు పండ్ల తోటలతో మంచి లాభాలు పొం దడం చూస్తే సంతోషంగా ఉందన్నారు. మరీ ముఖ్యంగా డ్రాగన్ ఫ్రూట్, తైవాన్ లెమన్, దానిమ్మ, బత్తాయి, మామిడి, జామ, బొప్పాయి వంటి వాటికి ప్రభుత్వం రాయితీ ఇస్తోందని... మార్కెట్లో కూడా వీటికి డిమాండ్ ఎక్కువ ఉందన్నారు. ఈ అనుభవాల నేపథ్యంలో ఉద్యాన పంటలను మరింత ప్రోత్సాహిస్తామన్న చీఫ్‌విప్ జీవీ ఉపాధిహామీ పథకం ద్వారా ఈ రంగంలోని రైతులకు చేయూతనిస్తామన్నారు. తక్కువ నీటి యాజమాన్యంతో ఎర్రనేలల్లో ఈ పంటల సాగుకి బాగా అనువుగా ఉంటుందని తెలిపారు. సీజనల్ పండ్లు పండే విధంగా రైతులు ప్రణాళిక చేసుకుంటే సంప్రదాయ వ్యవసాయం కంటే వీటిపై రైతులకు ఎక్కువ ఆదాయం వస్తుందన్నారు.



# వైసీపీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 6)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైసీపీ ఆదేశాల మేరకు కందుకూరు నియోజకవర్గ స్థాయిలో వివిధ హోదాల్లో పదవులు పొందిన వైసీపీ కుటుంబ సభ్యులకు ఉలవపాడు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఉలవపాడు మండలం నుంచి నియోజకవర్గ స్థాయిలో వివిధ హోదాల్లో పదవులు పొందిన వైసీపీ సైనికులకు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరుస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీని బలోపేతం చేసి పూర్వపు స్థితికి తీసుకోచ్చే దిశగా, భాద్యతలు అప్పచెప్పినందుకు రాష్ట్ర వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి, ఈ పదవులు రావడానికి, ప్రత్యేక చొరవ చూపిన, మాజీ ఎమ్మెల్యే, కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూధన్ యాదవ్‌కి మండల వైసీపీ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# భూ ఆక్రమణలపై సమగ్ర సర్వే జరిపి చర్యలు చేపట్టాలి

## ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పిసి కేశవరావు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 6)

జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణను కనిగిరి ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పీసీ కేశవరావు గురువారం ఆర్డిఓ కార్యాలయంలో కలిసి భూ అక్రమణాలపై చర్యలు చేపట్టాలని వినతి పత్రాన్ని అందజేశారు. కనిగిరి మునిసిపాలిటీ పరిధిలోని సర్వే నెం. 538, 540 లలో చెరువు అలుగు వాగును ఆక్రమించి బేస్ మట్టం నిర్మిస్తున్నారని తెలిపారు. కనిగిరి మునిసిపాలిటీ పరిధిలో సర్వే నెం. 493/బీ రు లో య. 2-94 సెంట్లలో అలుగు వాగుకు పిల్లర్లు వేసిన షేక్ నల్ల గౌస్ పై విచారణ జరిపి, సర్వే చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. కనిగిరి మునిసిపాలిటీ పరిధిలోని శంఖవరం రెవిన్యూ సర్వే నెం. 419 రు లో వాగును ఆక్రమించి మునిసిపాలిటీ అనుమతి లేకుండా వెంచర్ వేయడం జరిగినదన్నారు.కనిగిరి చెరువు వద్ద సాధన రెస్టారెంట్ నిర్వాహకులు వాగును ఆక్రమించి ప్లాట్లు పెట్టడం జరిగినది.అలుగు వాగు నీరు వెళ్ళుటకు అవకాశం లేక 2 నెలల క్రితం కురిసిన తుఫానుకు కాలనీలోనికి వరద నీరు వెళ్ళిందన్నారు.కనిగిరి మునిసిపాలిటీ పరిధిలోని సర్వే నెం. 488 రు లో య. 6-78 సెంట్లు గల కుంటను ఆక్రమించి చదును చేసి ప్లాట్లు పెట్టుటకు సిద్ధమౌతున్నారు.కనిగిరి మునిసిపాలిటీ పరిధిలోని శంఖవరం రెవెన్యూ సర్వే నెం. 191, 192, 193 లలో హైకోర్టులో స్టేటస్ కో వున్నప్పటికీ భూమిలో విద్యుత్ అధికారులు స్థంబాలు లైను వేయడం జరిగినదన్నారు.పై సమస్యలను రెవిన్యూ, ఇరిగేషన్, మునిసిపల్ అధికారులకు తెలియజేసినా ఒకరి పై ఒకరు చెప్పుకొని తప్పుకుంటున్నారన్నారు. గత నెలలో జరిగిన రెవెన్యూ సదస్సులో కూడా అర్జీలు ఇవ్వడం జరిగినదనీ ఆక్రమణాలపై సర్వే చేయించి వాగులు, వంకలు, ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై భూ కబ్జా కేసులు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే బషీర, టోపీ వలి, ఆర్ ఏడుకొండలు ,పి నరేంద్ర, , ముత్తుముల మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉగ్ర



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఫిబ్రవరి 6)
ఎంపీ మాగుంట బైపాస్ సర్జరీ విజయవంతమై సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని పూజలుకొత్తూరు అభయాంజనేయస్వామి ఆలయంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి టెంకాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఎమ్మెల్యేతో పాటు తెలుగు మహిళలు, నాయకులు పాల్గొన్నారు.



# గొడవపై ట్విటర్‌లో వైరల్ కేసు నమోదు చేసిన యర్రగొండపాలెం పోలీసులు




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఫిబ్రవరి 6)
ఈ నెల 3వ తేదిన యర్రగొండపాలెం గ్రామంలోని అవంతిక మెడికల్ షాప్ వద్ద అర్ధరాత్రి గొడవ జరగడం వలన ఆ గొడవ ట్విట్టర్ నందు వైరల్ కావడంతో యలక మల్లికార్జున సన్ఆఫ్ కోటయ్య, 27 సంవత్సరాలు, యాదవ కులం, నాయిగడ్డ గ్రామం, వినుకొండ మండలం, పల్నాడు జిల్లా. సెల్ నెం. 7675856210 అనునతను ఫిర్యాదు చేసినట్లు యర్రగొండపాలెం ఎస్సై తెలిపారు. అనంతరం యర్రగొండపాలెంకు చెందిన సదరు రమావత్ కృష్ణ నాయక్, బాబు అను ఇద్దరి పై కేసు నమోదు చేసి, ఇద్దరినీ అదుపులోనికి తీసుకుని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. మండలంలో ఎలాంటి అసాంఘిక చర్యలకు పాల్పడినా, చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని యర్రగొండపాలెం ఎస్సై హెచ్చరించారు.

# పింఛన్లుకు డబ్బులడుగుతున్నారని ఇచ్చిన ఫిర్యాదు పై విచారణ



(షణ్ముఖ వెలుగు, దొరవారిసత్రం, ఫిబ్రవరి 6)
తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలం పరిధిలోని సచివాలయంలు 11 ఉన్నాయి. ఈ సచివాలయ పరిధిలో ఉన్న పింఛన్లు 4802 ఉన్నాయి.మొదటి తేదీన 4573 మందికి (ఇచ్చిన శాతం 95:23%) ఇవ్వగా రెండవ తేదీన 100% శాతం పూర్తయింది. మూడో తేదీ ఐవీఆర్ఎస్ వేరిఫికేషన్ ప్రాసెస్‌లో ఎనిమిది మంది పెన్షన్ దారులతో ఉద్యోగుల ప్రవర్తన సరిగా లేదని మరియు పదకొండు మంది పెన్షన్ దారుల నుంచి ఉద్యోగులు అవినీతి లంచగొండి తనం చేశారని మొత్తం 21మంది పెన్షన్ దారులు ప్రభుత్వానికి ఐవీఆర్ఎస్ ద్వారా తెలిపినట్లుగా దీనికి సంబంధించిన అధికారులు పరిశీలనచేయమని ప్రభుత్వం తెలియజేసియున్నారు. సంబంధిత పెన్షన్ పొందుతున్న వారిని విచారించగా మాకు ఎటువంటి ఫోన్ కాల్స్ వారికి రాలేదని, ప్రతి నెల మాకు మొదటి తారీకు ఉదయం ఐదు గంటల నుంచి పెన్షన్ ఇస్తున్నప్పటికీ సచివాలయం సిబ్బందిపై మా పేర్లతో ఇలాంటి తప్పుగా ఆరోపణలు ఏమిటని అసహసం వ్యక్తం చేస్తు, మాకు ప్రభుత్వం నుంచి ఎలాంటి కాల్స్ రాకుండానే ఐవీఆర్ఎస్ పద్ధతి అంటు లేనిపోని నిబంధనలో అధికారులను ఇబ్బందులకు గురించేయటం సరికాదని బాధను వ్యక్తం చేసారు.

# ఐనఓలు పోలీస్ స్టేషన్‌లో సిబ్బందితో ఎస్పీ సమావేశం

## స్టేషన్‌లో మహిళా సహాయ కేంద్రంను పరిశీలన సిబ్బందికి పలు సూచనలు




(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 6)
బుధవారం రాత్రి పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు, డీఎస్పీ నాగేశ్వరరావు ఐనఓలు పోలీస్ స్టేషన్‌ను పరిశీలించారు. అనంతరం స్టేషన్ లోని రికార్డు లు, మహిళ సహాయ కేంద్రం ను పరిశీలించి సిబ్బంది కి పలు సూచనలు చేశారు... ఈ కార్యక్రమంలో ఎస్ బీ సీఐ సురేష్ బాబు, రూరల్ సీఐ ప్రభాకర్, టౌన్ సీఐ శోభన్ బాబు, ఎస్ఐ లు కృష్ణారావు, షమిర్ భాషా, సత్యనారాయణ, బాలకృష్ణ, లోకేశ్వరావు, ఉమామహేశ్వరరావు,సిబ్బంది పాల్గొన్నారు.

# రామలింగేశ్వరస్వామి ఘాట్‌రోడ్ లోపాలు సరిదిద్ది పూర్తి చేస్తాం



## ఘాట్‌రోడ్, రామలింగేశ్వరస్వామి గుడి పనులు పరిశీలించిన చీఫ్ విప్ జీవీ, మక్కెన

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 6)
వినుకొండకు తలమానికమైన రామలింగేశ్వరస్వామి ఆలయాభివృద్ధి, ఘాట్‌రోడ్ నిర్మాణాల్లో లోపాలు సరిదిద్ది త్వరలోనే పనులు పూర్తి చేస్తామని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఇప్పటికే ఘాట్‌రోడ్ పనులు పునఃప్రారంభించామని, అయితే మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఇష్టారాజ్యంగా చేసిన లోపభూయిష్టమైన పనుల్ని ముందు సరి చేయాల్సిన అవసరం ఉందన్నారాయన. గురువారం ఘాట్ రోడ్ పనులు స్వయంగా పరిశీలించారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ ఘాట్‌రోడ్ వేగంగా పూర్తి చేయాలన్నదే లక్ష్యమన్నారు. నాటి ఎమ్మెల్యే బొల్లా కాంట్రాక్టర్‌ను పనులు ఆపేయమని, ఆయనే ఇంజినీర్, ఎమ్మెల్యే, కాంట్రాక్టర్‌గా దోచుకున్నారని మండిపడ్డారు. రహదారి మొత్తం దెబ్బతిందని, రాళ్లు వచ్చి పడుతున్నాయని, ఇవే జనంపై పడితే ఎంత నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం ఖర్చు తగ్గించుకోవడం కోసం స్లోపింగ్ సరిగా పెట్టక పోవడం, తీసిన బండరాళ్లు తరలించకుండా అక్కడే వదిలేయడం సహా ఎన్నో తప్పులు చేశారన్నారు. సైడ్ స్లోప్స్ లేకపోవడం, రక్షణ గోడలు, కాల్వలు నిర్మించనందున వర్షాలకు రహదారి కోతకు గురైందన్నారు. అందుకే రాష్ట్రస్థాయిలో అనుభవజ్ఞులైన ఇంజినీర్లు పిలిపించి జరిగిన నష్టాన్ని ఎలా సరిదిద్దాలి, భవిష్యత్తులో ప్రజలకు నష్టం లేకుండా ఏ విధంగా చేయాలనే సలహాలు తీసుకుంటామన్నారు. ఘాట్‌రోడ్ నిర్మాణానికి చేయాల్సిన పనులు చాలా ఉన్నాయన్న జీవీ బండరాళ్లతో వర్షకాలం మరింత ముప్పని చెప్పినా పట్టించుకోక పోవడం దుర్మారంగా పేర్కొన్నారు. రాష్ట్రంలోనే సీనియర్ స్తపతిని తీసుకొచ్చి ఇంకా మెరుగ్గా ఎలా చేయవచ్చో కూడా సలహాలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే తీసి కొండ అంచుల్లో ప్రమాదకరంగా ఉన్న బండ రాళ్లు వేరేచోటకు తరలించాలని అధికారులకు సూచించారు. పాత కమిటీలో కొందర్ని తీసుకుని కొత్త కమిటీ ఏర్పాటు చేసి పనులన్నీ త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.





రామలింగేశ్వరస్వామి, అమ్మవార్ల విగ్రహాలు ప్రతిష్టాపన చేస్తామన్నారు. అవసరమైన మేరకు కొంత ఎత్తు తగ్గించి... బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలు వెళ్లేలా ఇంజినీర్ల సలహాతో లోపాలు సరిదిద్దుతామన్నారు చీఫ్ విప్ జీవీ. గత వైసీపీ ప్రభుత్వంలో వినుకొండ అభివృద్ధికి రూపాయి తీసుకురావడం బొల్లాకి చేతకాలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబును అడిగిన వెంటనే రూ.2 కోట్లు మంజూరు చేశారన్నారు. వినుకొండ రామలింగేశ్వరస్వామి గుడిని పర్యాటక కేంద్రంగా, పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# కార్మికులను గుర్తించడంలో అధికారులు ముఖ్య పాత్ర పోషించాలి

## జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 6)
వెట్టి చాకిరి వ్యవస్థలోని కార్మికులను గుర్తించడంలో అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అన్నారు. ఈనెల 9 న వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలన దినోత్సవ సందర్భంగా జిల్లా స్థాయి అధికారులకు వెట్టి చాకిరి నిర్మూలన చట్టంపై అవగాహన కొరకు సాంఘిక సంక్షేమ శాఖ, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ప్రతినిధులు శ్యామ్, గంటా ప్రియాంక ఆధ్వర్యంలో కార్యశాల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నందున వెట్టి చాకిరి నిర్మూలన చట్టాలపై అవగాహన అవశ్యమన్నారు. కనీస వేతనం చెల్లించకపోవడమే కాకుండా శారీరక శ్రమను దోచుకోవడం, ఆర్థిక స్వేచ్ఛను హరించడం కూడా వెట్టిచాకిరీ కిందకు వస్తాయన్నారు. వెట్టి చాకిరి వ్యవస్థలోని కార్మికులను గుర్తించడంలో




అధికారులు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. ఇందుకు అవసరమైన శిక్షణ జిల్లా స్థాయిలో పొంది, తదనంతరం డివిజనల్ స్థాయిలో, మండల స్థాయిలోని అధికారులకు అవగాహన కల్పించాలన్నారు. కేసులను గుర్తించడం తదుపరి తీసుకోవలసిన చర్యలు గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. వెట్టి చాకిరి కార్మికులను గుర్తించి వారికి పునరావాసం కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారుచట్టప్రకారం సంబంధిత యాజమాన్యాలపై చర్యలుంటాయన్నారు. రెవిన్యూ, పోలీస్, లేబర్, విద్యా, వైద్య ఇతర శాఖల సమన్వయ కృషితోనే వెట్టిచాకరీ వ్యవస్థ నిర్మూలన సాధ్యపడుతుందన్నారు. ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ప్రతినిధి గంటా ప్రియాంక వెట్టి చాకిరీ కార్మికులను గుర్తించే విధానాన్ని పి పి టి ద్వారా సోదాహరణంగా వివరించారు. అధికారులు నిర్వహించే తనిఖీలు ఎంతోమంది అభాగ్యుల జీవిత తలరాతలను మారుస్తుందన్నారు. ఈ కార్యశాలలో అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ ప్రతినిధి షేక్ బషీర్ , సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి , కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ , ఆర్డీవోలు అనూష, పావని, వంశీకృష్ణ, డిప్యూటీ లేబర్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఎంహెచ్ఓ సుజాత, డిఆర్డిఏ, హౌసింగ్ పీడీలు నాగరాజు కుమారి, వేణు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

## ఎంపీడీవో ఎన్ విజయ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 6)
మండల కేంద్రమైన ఉలవపాడు ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం 2 గంటలకు మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు వాయిలా మస్తానమ్మ అధ్యక్షతనలో సర్వసభ్య సమావేశం జరుగుతుందన్నారు. ఎంపీటీసీలు జడ్పిటిసి, పంచాయతీ సర్పంచ్ లు మండల స్థాయి వివిధ శాఖల ఉన్నతాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వారి వారి శాఖలకు సంబంధించిన నివేదికతో సమావేశానికి హాజరు కావలసిందిగా మండల ప్రజా పరిషత్ అధికారిణి ఎన్ విజయ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ కేసుపై డిఎస్పీ విచారణ

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఫిబ్రవరి 6)
ఇటీవల కాలంలో పుల్లలచెరువు మండలం మానేపల్లె గ్రామంలో ఎస్సి మాదిగ కులానికి చెందిన కొండా అశోక్ పై అదే గ్రామానికి చెందిన బైరెడ్డి సంజీవరెడ్డి, పాతకోటి అంకిరెడ్డి, బైరెడ్డి బసివిరెడ్డి, అతనితో పాటు మరికొందరి పై ఎస్సి, ఎస్టీ కేసు నమోదు చేసిన విషయం పై సంజీవరెడ్డి, అశోక్ పై పెట్టిన కేసుల పై విచారణ కొరకు గురువారం డీఎస్పీ నాగరాజు మానేపల్లి గ్రామంలో గ్రామ ప్రజలను విచారించారు. గ్రామంలో ఇరువర్గాలను విచారించి, గ్రామంలో ఇలాంటి ఘటనలు జరకుండా తగిన చర్యలు తీసుకోవాలని పుల్లల చెరువు ఎస్ఐ సంపత్ కుమార్‌కి సూచించారు. అనంతరం గ్రామస్తులతో





మాట్లాడుతూ గ్రమస్తులందరు అన్నదమ్ములుగా కలసీ ఉండాలని, ఇలాంటి సంఘటనలు జరగకుండా గ్రామస్తులు తగిన చర్యలు తీసుకోవాలని, గ్రామ పెద్దలకు సూచనలు ఇచ్చారు. గొడవలు పెట్టుకోవడం వల్ల పోలీస్ స్టేషన్, కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సంపత్ కుమార్, వీఆర్వో కృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల సాయంతో వాహన దొంగల పట్టివేత




**నేర రహిత సింగరాయకొండ సాధనకు వ్యాపార వాణిజ్య వర్గాల సహకారం**

**వాహన దారులు బాధ్యతగా ఉండాలి**

**సైకిల్ స్టాండ్‌లోనే వాహనాలు పెట్టుకోవాలి**

**సాంకేతిక పరిజ్ఞానంతో నేరాన్ని ఛేదించి వాహన చోరీ**

**ముఠా ఆట కట్టించిన పోలీస్‌లకు అభినందనలు**

**నివాస ప్రాంతాలు, విద్యా వ్యాపార వాణిజ్య సంస్థల వద్ద**

**సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి**

**సిఐ చావా హాజరత్తయ్య పిలుపు**

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, ఫిబ్రవరి 6)

క్షేత్ర స్థాయిలో నేరాల నియంత్రణ నేరగాళ్ల ఆట కట్టించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టిన జిల్లా ఎస్పీ దామోదర్, డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావుల ప్రత్యేక పర్యవేక్షణలో సాకేతిక పరిజ్ఞానంతో సీసీ కెమెరాల సహాయం నేరస్తుల ఆటకట్టించేందుకు ఎంతగానో సహకరిస్తుందని సింగరాయకొండ సిఐ చావా హాజరత్తయ్య స్పష్టం చేశారు. బుధవారం సింగరాయకొండలోని కార్యాలయంలో ఎస్సై బి.మహేంద్ర ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో చిన్న మధ్యతరగతి కుటుంబాల ఎక్కువగా ఉంటాయని వారికి భరోసా కల్పించేందుకు స్థానిక దాతలు వ్యాపార, వాణిజ్య, బంగారు వ్యాపారుల సహకారంతో 2.60 లక్షల విలువైన సి సి కెమెరాలను ఏర్పాటు చేసి దాని సహకారంతో రైల్వే స్టేషన్, ఆర్ టి సి బస్ స్టాండ్ వద్ద ఆపి ఉన్న మోటారు సైకిళ్లను టార్గెట్ గా చేసి అపహరించి ముఠా గుట్టు రట్టచేస్తూ దొంగలను అదుపులో తీసుకుని వారి వద్దనుండి నాలుగు లక్షలు విలువైన మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకుని ముద్దాయిలు కందుకూరుకు చెందిన నీలిశెట్టి గురునాథం, యనమాల దినేష్‌లను అరెస్టు చేసి రిమాండ్ కి పంపినట్లు సిఐ చావా హాజరత్యయ్య వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్సాలకు అలవాటు పడి నేరాలు చేస్తూ జైలులో పాత నేరస్తులు పరిచయం తో ఆర్టీసీ బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ ల వద్ద స్టాండ్ లో కాకుండా బయట పార్కింగ్ చేసిన మోటారు సైకిళ్ల దొంగతనాలకు పాల్పడే ముఠాపై ప్రత్యేక నిఘా పెట్టాలని బాధితుల ఫిర్యాదు మేరకు ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల సహకారం తో పోలీస్ సిబ్బంది వాహన దొంగలను అదుపులో కి తీసుకో గలిగారని అన్నారు. సి సి కెమెరాలని రికార్డయిన దృశ్యాల ఆధారంగా మోటారు సైకిళ్ల దొంగతనాలకు పాల్పడే వారిని అదుపులోకి తీసుకుని విచారిస్తే వారి వద్దనుండి ఆరు మోటారు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. నేరాల నియంత్రణ నివారణ నేరగాళ్ల భరతం పట్టేందుకు ప్రత్యేకంగా జిల్లా ఎస్పీ దామోదర్, ఒంగోలు డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు సిఐ గా తన స్వీయ పర్యవేక్షణ లో సింగరాయకొండ ఎస్సై బి మహేంద్ర ఆయన సిబ్బంది ఎ ఎస్సై మహబూబ్ బాషా, స్టేషన్ రైటర్ భాస్కర లింగం, హెడ్ కానిస్టేబుళ్ళు జి రమేష్ బాబు,డి.తిరుపతి స్వామి సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా సింగరాయకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సింగరాయకొండ గ్రామ పంచాయతీ లో పాత సిసి కెమెరాల మరమ్మత్తులు, కొత్త సి సి కెమెరాలను రెండున్నర లక్షలతో ఏర్పాటుకు సానుకూలంగా స్పందించి సహకరించిన వ్యాపార వాణిజ్య సంస్థల బంగారు షాపుల వారికి పోలీస్ శాఖ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. అంతే కాకుండా సి సి కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఆర్యవైశ్య సంఘం జిల్లా కోశాధికారి, ప్రముఖ వ్యాపారి కొత్తూరి శ్రీ రంగ నాయకులు ను పోలీస్ లు సత్కరించారు.




# అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి





## ఏపీ మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 6)

కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిలో అధికారులందరూ సమన్వయంతో పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య కోరారు. మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మంగళవారం డివిజన్ స్థాయి అధికారుల సమీక్షా సమావేశానికి సత్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లోనే పెట్టుబడులు సాధించడంలోనూ, గ్రామాల అభివృద్ధిలోనూ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలోనూ మంచి ఫలితాలు సాధించింది అన్నారు. మండలంలో పరిశ్రమల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం ఆసక్తి చూపుతోందని అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. గత నాలుగు దఫాలుగా తెలుగుదేశం పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని దామచర్ల సత్య తెలిపారు. ప్రతి గ్రామానికి తాగునీటి సమస్య లేకుండా చూడాలని, పారిశుద్ధ్యం మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వ హయాంలో అవినీతికి పాల్పడిన ప్రతి ఒక్కరిపై తప్పక చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, మండవ ప్రసాద్, కర్ణ కోటిరెడ్డి, పిల్లి వెంకటనారాయణ రెడ్డి, మండవ మురళి మోహన్ , పల్లపోతు వెంకట్రావు, మండల తెలుగు ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర, నేలపాటి బ్రహ్మయ్య , గట్టు బోయిన మల్లికార్జున, మన్యం రమణయ్య, దాసరి మధుబాబు, తాహసిల్దార్ వి పుల్లారావు, ఎంపీడీవో సుజాత, తోపాటు అన్ని శాఖల అధికారులు, అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.



# విద్యార్థుల సమస్యల పై కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించిన డీజేఎఫ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 6)



విద్యార్థుల సమస్యలపై గురువారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకి వినతిపత్రం ను అందజేశారు. ముఖ్యంగా జిల్లాలోని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై కలెక్టర్ తో చర్చించారు. అనంతరం జర్నలిస్ట్ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు జడ్పీహెచ్ఎస్ మున్సిపల్ కేజీబీవీ ఎస్సీ, ఎస్టీ,బీసీ సంక్షేమ హాస్టల్లో స్టడీ అవర్స్ ను పర్యవేక్షణ చేయాలని అలానే అన్ని సంక్షేమ హాస్టల్ లో నియమించి పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు అధికారులు హాస్టల్ నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించి సంక్షేమ హాస్టల్లో నీ పరిస్థితులను చక్కదిద్దాలని ఉన్నారు. ముఖ్యంగా ఇంటర్ టెన్త్ పరీక్షల పరీక్షల దృష్ట్యా ఫీజులతో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థికి పరీక్షల హాల్ టికెట్ ఇచ్చే విధంగా తోపాటు పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు. టెన్త్ ఇంటర్ పరీక్షలకు సంబంధించి సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులకు ఎగ్జామ్ సెంటర్ కు ప్రభుత్వమే బస్సు సదుపాయం ఏర్పాటు చేసి విద్యార్థులు పరీక్ష సక్రమంగా జరిపించడమే కాకుండా విద్యార్థులకు ఎగ్జామ్ సెంటర్ లో తాగునీరు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జర్నలిస్ట్ సంఘాలు కోరారు. వీటన్నిటి సమస్యలపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి మహోన్నత పథకం “బంగారు బాల్యం” కు మరింత వన్నె తీసుకురావాలని జర్నలిస్ట్ సంఘాలు కోరారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎల్.రాజు,బొడ్డు శ్రీనివాస్ రావు,ఉబ్బా అశోక్, శ్రీనివాస్ పి.సతీష్,మురళీ, షేక్.నసీర్, ఏలిష, ఫయాజ్, ఎస్ కే కాలేషా వలి తదితరులు పాల్గొన్నారు.



# నూతన టెన్నిస్ కోర్టును ప్రారంభించిన ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 6)

కనిగిరి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద నూతన టెన్నిస్ కోర్టును కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ జెడ్పిటిసి సభ్యులు పులి వెంకటరమణారెడ్డి జ్ఞాపకార్థం శుక్రవారం నుంచి రాష్ట్రస్థాయి లాన్ టెన్నిస్ ఇన్విటేషన్ టోర్నమెంటును కనిగిరిలో నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గెలిచినా, ఓడినా క్రీడాకారులు తమ క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని ఎమ్మెల్యే సుచించారు.

# 9న ఆత్మకూరుకు ఐదుగురు మంత్రులు రాక

**ఖరారైన మంత్రుల పర్యటన**

**మంత్రి ఆనం ఆధ్వర్యంలో పెద్దఎత్తున**

**అభివృద్ధి కార్యక్రమాలు**

**హాజరుకానున్న మంత్రులు**

**ఫరూక్, నారాయణ, సవిత, బిసి జనార్దన్‌రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి**




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 6)

ఆత్మకూరు పట్టణంలో ఈ నెల 9న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు ఐదుగురు మంత్రులు, పార్లమెంటు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ మేరకు మంత్రుల పర్యటన ఖరారైంది. రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఫరూక్, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత, రాష్ట్ర రహదారులు, భవనములశాఖ మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఈ నెల 9న ఆత్మకూరుకు విచ్చేయనున్నారు. 9వ తేదీ ఉదయం 9.30 గంటలకు ఆత్మకూరు టిడ్కో గృహ సముదాయంలో శ్రీ సీతారాములు స్వామివారి ఆలయానికి భూమిపూజ, ఉదయం 10.30 గంటలకు పంచాయతీరాజ్ అతిథిగృహ నిర్మాణానికి శంకుస్థాపన, 11 గంటలకు ఆర్‌అండ్‌బి అతిథిగృహం ప్రారంభోత్సవం, 11.30 గంటలకు నూతన బీసీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ప్రారంభోత్సవం కార్యక్రమాల్లో మంత్రులు, ఎంపీ పాల్గొననున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆత్మకూరు బిసి ఆర్ఎస్ బాలికల పాఠశాలలో పాత్రికేయుల సమావేశం అనంతరం పాఠశాలల విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తారు. ఈ కార్యక్రమాలకు ఆయాశాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# బంగారు పథకాన్ని సాధించిన అనురాధరెడ్డిని అభినందించిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

(షణ్ముఖ వెలుగు, కర్లపాలెం, ఫిబ్రవరి 6)

కర్లపాలెం మండలం యాత్రావారిపాలెం గ్రామానికి చెందిన పిట్టు సుబ్బారెడ్డి, నాగలక్ష్మి కుమార్తె అనురాధారెడ్డి నేపాల్ ఇట్ హర్‌లో జరిగిన సెకెండ్ ఏషియన్ షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్ 2025 ఇండియా టీం నేపాల్ టీం మీద గోల్డ్ మెడల్ పత కాన్ని సంపాదించిన సందర్భంగా కర్లపాలెం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో అనురాధరెడ్డిని అభినందించారు. బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ రాజు, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రూపానందరెడ్డి, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# పేదరికాన్ని నిర్మూలించాలనే దిశగా ప్రభుత్వం అడుగులు

## రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 6)

దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకే జీరో పావర్టీ పి-4 విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్ తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి హాజరయ్యారు. పేదరికాన్ని రాష్ట్రంలో సమూలంగా నిర్మూలించాలనే దిశగా ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ చెప్పారు. జీరో పావర్టీ పి-4 విధానానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో పనిచేయనుందన్నారు. ఎన్జీవోలు, ఎన్ఆర్ఐ లు, వ్యాపారస్తులు, స్థానిక నాయకులు, వివిధ రంగాలలో నిపుణులను భాగస్వామ్యం చేయడం, వారి నైపుణ్యం, వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల నుండి అభిప్రాయాన్ని సేకరించడానికి ప్రశ్నపత్రం ద్వారా సర్వేను ప్రణాళికా విభాగం రూపొందిస్తుంద న్నారు. ఫిబ్రవరి 7 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించే సర్వేలో పౌరులను భాగస్వామ్యం చేసే లక్ష్యంతో మార్గదర్శకాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యమని ఆయన వివరించారు. ప్రతి ఇంటిని ప్రగతి ప్రగతి పథంలో నడిపించడం, వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్-2047కు నియోజకవర్గ స్థాయిలో ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సర్వే శరవేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, సిపిఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పిపిటిలపై కలెక్టర్ రివ్యూ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 6)

పాఠశాలల పునఃనిర్మాణానికి సంబంధించి నియోజక వర్గాల వారీగా ప్రతి మండలం నుండి తయారుచేయబడిన పిపిటిలను కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా రివ్యూ చేశారు. మండల విద్యాశాఖాధికారులు వారు తయారుచేసిన పిపిటిల ద్వారా వారి మండలాలలో పాఠశాల పునఃనిర్మాణం చేపట్టిన తరువాత ఏర్పాటు చేయబోయే పాఠశాలల వివరాలు తగిన ఆధారాలతో కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ సావధానంగా అన్ని విని పిపిటీ లను పరిశీలించడం జరిగింది. జిల్లాలోని మొత్తం 38 మండలాల పాఠశాలల పునఃనిర్మాణ ప్రక్రియను అమోదించారు. కొన్నిచోట్ల చిన్న చిన్న మార్పులు చేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఏ కిరణ్ కుమార్, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్స్, ఉపవిద్యాశాఖధికారులు, డి సి ఈ బి సెక్రటరీ, మండల విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.



# కందుకూరు నియోజకవర్గ వైసీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా చేవూరి శ్రీనివాసమూర్తి ఎన్నిక



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 6)

కందుకూరు నియోజకవర్గం వైసీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులుగా ఎన్నికైన ఉలవపాడు మండలానికి చెందిన వ్యక్తి అయిన చేవూరి శ్రీనివాసమూర్తికి ఎస్టీ సెల్ తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్లస్ టు పాఠశాలలను కొనసాగించండి

## ఆపస్ వినతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 6)

గత ప్రభుత్వ కాలంలో ఏర్పాటు చేసిన (ఇంటర్మీడియట్) ప్లస్ టు పాఠశాలలను కొనసాగించేలా చూడాలని కోరుతూ ప్లస్ టు పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సంఘటన కార్యదర్శి సిహెచ్ శ్రావణ్ కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రావణ కుమార్ మాట్లాడుతూ ఉన్నత విద్యలో భాగంగా పాఠశాల విద్యలోనే ప్లస్ టు పాఠశాలలను కొనసాగించి ప్రస్తుతం పని చేస్తున్న వారిని యధావిధిగా కొనసాగించాలని, అలాగే ప్రమోషన్ పద్ధతిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ప్లస్ టు పాఠశాలలకు అధ్యాపకుల నియామకం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్లస్ టు పాఠశాలలను ఇంటర్మీడియట్ విద్యకు అప్పగించి కాంటాక్ట్ లెక్చర్లను నియమించాలనుకోవడం సరికాదని, ప్రస్తుతం ఉన్న ప్లస్ టు పాఠశాలల వ్యవస్థను యధావిధిగా కొనసాగించాలని కోరారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని వారికి తెలిపారు. పదో తరగతి విద్యార్థులకు నెలకు ఒక్క రోజు కూడా సెలవు లేకుండా రెండో శనివారం ఏడు పీరియడ్లు బోధించాలనడం సరికాదని, టీచర్లకు విద్యార్థులకు ఈ రెండు నెలల్లో వచ్చే రెండవ శనివారం పూర్తి సెలవు ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ బలరామకృష్ణ, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి దిలీప్ చక్రవర్తి ప్లస్ టు అధ్యాపకులు వి మార్కండేయులు, యం నాగ కుమారశర్మ, ఆర్ జగన్నాధరావు, నాగ ప్రకాష్, కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.




# స్విమ్స్ ఆధ్వర్యంలో రాయపేడు, ఓలూరులో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, ఫిబ్రవరి 6)



స్విమ్స్ ఆధ్వర్యంలో గురువారం కెవిబి పురం పిహెచ్ సి పరిధిలోని రాయపేడు, ఓలూరులో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. కెవిబి పురం పిహెచ్ సి పరిధిలో ఫిబ్రవరి 7న కళత్తూరు, కాట్రపల్లి, ఫిబ్రవరి 10న ఎగువపూడి, ఎంఏ రాజుల కండ్రిగ, ఫిబ్రవరి 11న ఆరై, సదాశివపురంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమాల్లో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ కఠారి కుమార్, డాక్టర్ వాణి, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హరిత, డాక్టర్ పద్మావతి, సర్పంచులు బాలాజీ, గోపాల్, ఎస్.సురేష్, పంచాయతీ కార్యదర్శులు మణికంఠ, బాలకృష్ణ, ఎంపిహెచ్ఈఓ రవిచంద్రరాజు, పిహెచ్ ఎన్ ఎస్.వెంకటమ్మ, ఎంఎల్ హెచ్ పిలు జయంతి, ప్రియ, ఏఎన్ఎంలు సుమతి, కళావతి, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి నులిపురుగుల నిర్మూలన మాత్రలు

## జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 6)



పిల్లల ఆరోగ్యం మెరుగుపడి వారి మానసిక, శారీరక అభివృద్ధికి నులిపురుగుల నిర్మూలన మాత్రలు ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ తెలిపారు. ఈ నెల 10న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్బంగా గురువారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని అంగన్వాడీలు, ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలు, కళాశాలలోని 19 సంవత్సరాల వయసు లోపు పిల్లలందరికీ ఈ మాత్రలు సోమవారం అందించాలన్నారుఆ రోజున విద్యార్థినీ విద్యార్థులందరూ ఖచ్చితంగా పాఠశాలలకు హాజరయ్యే విధంగా ముందుగానే తెలియజేయాలన్నారు. ఇందుకోసం ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా, అంగన్వాడి కార్యకర్తలు తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలన్నారు. ఈ ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం వల్ల పిల్లల్లో రక్తహీనత తగ్గి, ఆకలి పెరిగి, పోషకాలు మెరుగుపడి చదువులపై ఆసక్తి కలుగుతుందన్నారు. వారి శారీరిక, మానసిక పురోభివృద్ధికి అవకాశం ఉంటుందన్నారు. తద్వారా మెరుగైన ఆరోగ్య సమాజాన్ని నిర్మించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజారోగ్యానికి సంబంధించిన కార్యక్రమానికి అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దాం అనే ప్రచార పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత, డి సి హెచ్ ఎస్ రమేష్ నాథ్, డీఈవో బాలాజీ రావు, సమగ్ర శిక్ష ఏపీవో వెంకట సుబ్బయ్య, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పరిమళ, ఐసిడిఎస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

